

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




ఇస్లామాబాద్‌లో సోమవారం శాంతి చర్చలు..


ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 52 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 19-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఒప్పందం కుదరకుంటే మళ్లీ బాంబులే

- డీల్ కుదరకుంటే మళ్లీ బాంబుల దాడులు తప్పవని హెచ్చరిక
- ట్రంప్ వాదనలు పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసిన ఇరాన్
- యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదని స్పష్టీకరణ



అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. వచ్చే బుధవారం లోపు ఒప్పందం ఖరారు కాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు ప్రారంభిస్తామని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ట్రంప్ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని కొట్టిపారేసింది. హమాస్, హిజ్బుల్లా వంటి సంస్థలకు నిధులు ఆపడానికి, అణు కార్యక్రమాన్ని నిరవధికంగా నిలిపివేయడానికి ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని శుద్ధిచేసిన యురేనియం నిల్వలను కూడా అమెరికాకు - మిగతా 2 లో

## అమెరికాకు యురేనియం ఇచ్చేది లేదు.. తేల్చి చెప్పిన ఇరాన్

- అమెరికాకు యురేనియం బదిలీ చేసే ప్రసక్తే లేదన్న ఇరాన్
- పాత ఒప్పందం ప్రకారమే హర్మూజ్ జలసంధిలో నౌకలకు అనుమతి
- అమెరికా నావికా దిగ్బంధనంపై తీవ్రంగా స్పందించిన టెహ్రాన్
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చల కొనసాగింపు



తమ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియంను ఏ దేశానికీ బదిలీ చేసే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ముఖ్యంగా అమెరికాకు యురేనియంను పంపే అంశం ఎన్నడూ తమ పరిశీలనలో కూడా లేదని తేల్చి చెప్పింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ ప్రభుత్వ టీవీ - మిగతా 2 లో

## నిన్న మహిళలకు జరిగిన ద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళతాం

- మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న విపక్షాలపై నిడదవోలులో ఎన్డీఏ నిరసన
- బిల్లును అడ్డుకుని విపక్షాలు జాతికి ద్రోహం చేశాయని మండిపడ్డ చంద్రబాబు
- పార్లమెంట్‌లో జరిగిన పరిణామం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక బ్లాక్ డే అని వ్యాఖ్య
- విపక్షాల ద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని, ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరిక
- కుట్ర చేసిన పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలని ప్రజలకు పిలుపు




పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు జాతికి ద్రోహం చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో నిన్నటి రోజు ఒక బ్లాక్ డే అని ఆయన అభివర్ణించారు.

## దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది



లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు ఆ బిల్లును అడ్డుకుని ఏం సాధించారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలను ప్రశ్నించిన జగన్ జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల జగన్, బీజేపీ మధ్య రహస్య పొత్తు తేటతెల్లమైందని వెల్లడి కేసుల నుంచి రక్షణ పొందేందుకే కేంద్రానికి జగన్ దాసోహమన్నారని వ్యాఖ్యలు వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని తీవ్ర విమర్శ వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో - మిగతా 2 లో


## అంబటి రాంబాబు నిరాహారదీక్ష

### ఎవరినీ వదిలిపెట్టను అంటూ వార్నింగ్



ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు దీక్ష తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని నిరసనఇద్దరు సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు నిరాహార దీక్ష చేపట్టారు. తన ఇల్లు, కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా, నిందితులను అరెస్ట్ చేయాలనే డిమాండ్‌తో అంబటి నేడు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - మిగతా 2 లో

## రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ



- చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక
- రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం
- ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ

ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు ప్రాణం - మిగతా 2 లో

## ఓటర్ల జాబితా వివాదం సోనియా గాంధీపై కేసు నేడు ఢిల్లీ కోర్టులో విచారణ



- భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో పేరు చేర్చారన్న ఆరోపణలు
- సోనియా గాంధీపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టులో విచారణ
- పిటిషనర్ వాదనలు పూర్తి.. సోనియా తరపు న్యాయవాది వాదనల కొనసాగింపు
- ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని, నిరాధారమని కొట్టిపారేసిన సోనియా గాంధీ

భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో అక్రమంగా పేరు చేర్చుకున్నారనే ఆరోపణలపై కాంగ్రెస్ నాయకురాలు - మిగతా 2 లో

## విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకుంటాయ్

- జీవితాంతం ఆ విషయంలో చింతిస్తాయ్: మోదీ
- విపక్షాలు జీవితాంతం పశ్చాత్తాపపడతాయని ప్రధాని మోదీ వ్యాఖ్యలు
- మహిళల హక్కులను అడ్డుకున్నారని కిరణ్ రిజిజు ఆరోపణలు
- మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయిందన్న మోదీ
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో పాటు, డీలిమిటేషన్ ప్రక్రియ



పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకొచ్చిన కీలక రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకపోవడంపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విపక్షాల వైఖరి దేశ మహిళలకు అన్యాయం చేసిందని, ఈ విషయంలో వారు జీవితాంతం చింతించాల్సి వస్తుందని మండిపడ్డారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై మోదీ స్పష్టంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయిందన్న మోదీ శనివారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన మోదీ, మహిళా రిజర్వేషన్ బిల్లును

## హర్మూజ్ మళ్లీ మూసివేత ఇరాన్ సంచలన నిర్ణయం



- హర్మూజ్ జలసంధిపై మళ్లీ కఠిన నియంత్రణ విధించిన ఇరాన్
- తెరిచిన రెండు రోజులకే ఆ మార్గాన్ని తిరిగి మూసివేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా నేవీ దిగ్బంధనం కొనసాగించడమే కారణమని ఆరోపణ
- తాజా పరిణామాలతో మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు
- ప్రపంచ ఆయిల్ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం

అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేసింది. హర్మూజ్ పై మళ్లీ కఠిన నియంత్రణ విధిస్తున్నట్లు నేడు ఓ ప్రకటనలో తెలిపింది.

## ఉద్యమం చేసిన సాధించిన తెలంగాణను తేజస్వీ అవమానించారు



- తేజస్వీ మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు నోరు మెదపలేదని విమర్శ
- తేజస్వీ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్
- మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే కాంగ్రెస్ మద్దతిస్తుందని వ్యాఖ్య

దశాబ్దాలుగా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బీజేపీ కర్ణాటక ఎంపీ తేజస్వీ సూర్య అవమానించారని

## రేవంత్ సభను విజయవంతం చేయాలి



- సోమవారం కాటారంలో సీఎం రేవంత్ కార్యక్రమం
- మంథని క్యాంప్ కార్యాలయంలో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం
- కార్యక్రమంలో పాల్గొననున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమాన్ని చారిత్రాత్మక - మిగతా 2 లో

## దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా

- 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం




2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే, దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యతను తాను తీసుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా

**మొదటిపేజీ తరువాయి** – ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల లోపు నాటి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తే మద్దతిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పెద్దలను కలిసి బిల్లు వీగిపోయినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్ సభలో వీగిపోవడంతో దేశానికి పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు. బిల్లు వీగిపోవడం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు జరిగిన ఓటమి అని అభివర్ణించారు. ఎన్డీయే మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేసిందని ఆరోపించారు. దక్షిణ భారతదేశానికి జరిగే అన్యాయాన్ని అడ్డుకుంటామని అన్నారు. మహిళా రిజర్వేషన్లను చిన్న సవరణలతో అమలు చేయవచ్చని అన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లకు తాము వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు. సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ఏర్పాటు చేసి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే పెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో కూడా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ కోటాలు ఉండాలని కోరారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య చిచ్చుపెట్టవద్దని ముఖ్యమంత్రి కోరారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లను 850కి పెంచి బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలనే కుట్ర చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరాగాంధీ వంటి గొప్ప నేతలు కాంగ్రెస్ పార్టీ తరఫున దేశాన్ని నడిపించారని, బీజేపీ నుంచి ఇప్పటి వరకు మహిళ పార్టీ అధ్యక్షురాలు కాలేదని విమర్శించారు. ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు.

# రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ

**మొదటిపేజీ తరువాయి** – నిలిపిన లోకేష్‌కు, దాతలకు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది. మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్. హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు. దీంతో కన్నీరుమున్నీరైన ఆ తల్లిదండ్రులు, తమ కుమార్తెను కాపాడుకోవడానికి దాతల సహాయం కోరుతూ ఈ ఏడాది జనవరిలో సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. "సేవ్ పునర్విక" పేరుతో సాగిన ఈ ప్రచారానికి లక్షలాది హృదయాలు స్పందించాయి. ఫిబ్రవరి నాటికి సుమారు రూ.10 కోట్ల విరాళాలు సమకూరాయి. అయినా, ఇంకా భారీ మొత్తంలో డబ్బు అవసరం కావడంతో, తల్లిదండ్రులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను సాయం కోరారు. వారి విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్, చిన్నారి బాధ్యతను తాను తీసుకుంటానని, చికిత్సకు అవసరమైన పూర్తి సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, కేవలం ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా, చికిత్స ప్రక్రియను మొదటి నుంచి చివరి వరకు అన్నీతానై పర్యవేక్షించారు. రూ.16 కోట్ల ఇంజెక్షన్‌ను అమెరికా నుంచి హైదరాబాద్‌కు వేగంగా రప్పించేందుకు తన సిబ్బంది ద్వారా నిరంతరం సమన్వయం చేశారు. ఔషధ తయారీ సంస్థ నోవార్టిస్, రెయిన్‌బో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులతో మాట్లాడి ప్రక్రియను వేగవంతం చేశారు. ప్రభుత్వ ధృవపత్రాలు, చెల్లింపులు, రవాణా వంటి అన్ని అడ్డంకులను తొలగించి, ఇంజెక్షన్ సకాలంలో అందేలా చూశారు. చిన్నారికి ఇంజెక్షన్ ఇస్తున్న సమయంలో ఆసుపత్రిలోనే ఉన్న లోకేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడుస్తున్న పునర్వికను ఎత్తుకుని లాలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. తమ కుమార్తెకు జన్మనిచ్చింది తామైతే, పునర్జన్మ ప్రసాదించింది మంత్రి లోకేష్, దాతలని పునర్విక తల్లిదండ్రులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సహాయాన్ని జీవితాంతం మరువలేమని, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. వైద్యులు, దాతలు, ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ వారు శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేశారు.

# నిన్న మహిళలకు జరిగిన ద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళతాం

**మొదటిపేజీ తరువాయి** – మహిళా బిల్లును అడ్డుకున్న విపక్షాల వైఖరికి నిరసనగా తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు శనివారం భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ ర్యాలీ అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడి, విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సుదీర్ఘ కల సాకారం అవుతుందని దేశమంతా ఆశగా ఎదురుచూసింది. కానీ, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్షాలు తమ సంకుచిత రాజకీయ అజెండా కోసం ఈ చారిత్రక బిల్లును అడ్డుకుని దుర్మార్గానికి పాల్పడ్డాయి. ఎక్కడ స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలుంటారని నమ్మే సంస్కృతి మనది. కానీ, పార్లమెంటులో అందుకు భిన్నంగా మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు. దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం క్షమించరాని నేరం" అని చంద్రబాబు మండిపడ్డారు. ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధానమంత్రి, హోంమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని చంద్రబాబు గుర్తుచేశారు. "సీట్లు 50 శాతం మేర పెరుగుతాయని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే స్థాయిలో సీట్లు పెరిగేవని స్పష్టంగా చెప్పారు. అయినప్పటికీ, ఉత్తరాదికి, దక్షిణాదికి అన్యాయం జరుగుతుందంటూ లేనిపోని సాకులు చెప్పి,



మెజారిటీ సభ్యుల మద్దతు రాకుండా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయి. ఆడబిడ్డలంటే విపక్షాలకు ఇంత చులకనా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో మాట్లాడానని, ఎన్డీఏ పక్షాలతో పాటు ఇతర పార్టీలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. 2017లోనే టీడీపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం బిల్లు కూడా తీసుకురాలేకపోయిందని విమర్శించారు. 2029 నుంచి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే సదుద్దేశంతో సవరణ బిల్లు తీసుకువస్తే, దానిని నీరుగార్చడం శోచనీయమన్నారు. "నిన్న జరిగిన ఈ విద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళతాం. ఇవాళ చేపట్టిన నిరసన కేవలం ఆరంభం మాత్రమే. జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో సమర్థవంతంగా రాణిస్తున్నారు. అలాంటి వారు చట్టసభల్లోకి వస్తే సమాజానికి న్యాయం జరుగుతుంది. ఆడబిడ్డలు పైకి వస్తే చూడలేని ఈర్ష్యతోనే బిల్లును అడ్డుకున్నారు. ఈ ద్రోహానికి పాల్పడిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు బుద్ధి చెప్పాలి. ఈ వ్యవహారంపై ప్రతి ఒక్కరినీ చైతన్యపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది

**మొదటిపేజీ తరువాయి** – విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో ఉన్నది ఆర్ఎస్ఎస్ పక్షమేనని తేలిపోయిందని ఆమె ధ్వజమెత్తారు. "దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే జగన్‌కు ముఖ్యమా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అక్రమ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పలికినందుకు జగన్ సిగ్గుపడాలని అన్నారు. తన ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి, కేసుల నుంచి రక్షణ పొందేందుకే జగన్ బీజేపీకి బానిసగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. "కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బ్రతకాలా? బీజేపీ బిల్లులకు గొర్రెలా గుడ్డిగా తలాడించాలా? మోదీ మెప్పుకోసం సొంత కాకిలెక్కలు అల్లాలా?" అని నిలదీశారు. మహానేత వైఎస్ఆర్ సిద్ధాంతాలను, విలువలను జగన్ మంటగలిపారని, దీనిపై ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే బిల్లును విపక్షాలు అడ్డుకుంటే, ఆ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఏం సాధించారని జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ దొంగ బిల్లుకు ఓటేసి జగన్ ఏం సాధించారని, కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గాయపరిచారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని షర్మిల అన్నారు. మహిళల 33 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ సహా ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ బీజేపీ ప్రభుత్వం దాని అమలును ఆలస్యం చేసేందుకే డీలిమిటేషన్, జనాభా లెక్కలు అనే నిబంధనలు పెట్టిందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని తెలిపారు. 2026 జనాభా లెక్కలు, కులగణన పూర్తయ్యాక, ఆ గణాంకాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలకే మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని వివరించారు. అధికారిక ఉద్ధరిస్తున్నామని బీజేపీ చెబితే, జగన్ గుడ్డిగా నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, ఈ మూడు పార్టీలూ మోదీ మెప్పుకోసమే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నది తామేనని ఆమె పేర్కొన్నారు.

# విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకుంటాయ్

**మొదటిపేజీ తరువాయి** – అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ అసలు స్వరూపాన్ని బయటపెట్టాయని అన్నారు. దేశంలోని ప్రతి గ్రామానికి ఈ విషయాన్ని తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆశలను తుంగలో తొక్కినట్లయిందని, ఈ నిర్ణయం రాజకీయంగా కూడా విపక్షాలకు భారీ మూల్యం చెల్లింపజేస్తుందని హెచ్చరించారు.

### బిల్లును అడ్డుకోవడం ఘోర పాపం: రిజిజు

ఇదే విషయంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ఘోర పాపమని ఆయన విమర్శించారు. మహిళలకు హక్కులు కల్పించే చట్టాన్ని అడ్డుకోవడం దుర్మార్గమని, దానిపై సంబరాలు చేసుకోవడం మరింత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లును అడ్డుకున్న విపక్ష నేతలు మహిళా వ్యతిరేకులుగా నిలిచిపోయారని అన్నారు. రాహుల్ సమాధానం చెప్పాలని డిమాండ్ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ బిల్లును ఎలా అప్రజాస్వామికమని చెబుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని రిజిజు డిమాండ్ చేశారు. కేంద్రానికి మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే స్పష్టమైన సంకల్పం ఉన్నప్పటికీ, విపక్షాలు అడ్డంకులు సృష్టించాయని ఆరోపించారు. డీలిమిటేషన్ అంశాన్ని సాకుగా చూపిస్తూ బిల్లును అడ్డుకోవడం సరైన విధానం కాదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన ఓటింగ్ లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తతల మధ్య జరిగింది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అందులో 298 మంది బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లుకు అవసరమైన రెండు మూడవ వంతు మెజారిటీ (352 ఓట్లు) రాకపోవడంతో బిల్లు తిరస్కరణకు గురైంది. బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో పాటు, డీలిమిటేషన్ ప్రక్రియ అనంతరం స్థానాల సంఖ్యను పెంచే ప్రతిపాదన కూడా ఉంది. 2029 ఎన్నికల నాటికి ఈ రిజర్వేషన్ అమల్లోకి తీసుకురావాలని కేంద్రం భావించింది. అయితే విపక్షాలు ఈ విధానంపై అనేక అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ప్రధానంగా, డీలిమిటేషన్ తర్వాత దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అలాగే, కేంద్రం రాజకీయ లాభం కోసం ఈ బిల్లును ఉపయోగించుకుంటోందని కూడా ఆరోపించాయి. మహిళా రిజర్వేషన్‌కు తమ మద్దతు ఉన్నప్పటికీ, అమలు విధానం పట్ల అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు స్పష్టం చేశాయి. ఇక కేంద్రం మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది. మహిళల సాధికారత కోసం తీసుకొచ్చిన చట్టాన్ని అడ్డుకోవడం ద్వారా విపక్షాలు తమ నిజ స్వరూపాన్ని చూపించాయని పేర్కొంది. మహిళల ఆగ్రహాన్ని వారు తప్పక ఎదుర్కోవాల్సి వస్తుందని కిరణ్ రిజిజు హెచ్చరించారు. ఈ పరిణామం దేశ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. మహిళా రిజర్వేషన్ అంశం మరోసారి జాతీయ రాజకీయాల్లో ప్రధాన అజెండాగా మారింది. ముందున్న రోజుల్లో ఈ అంశంపై కేంద్రం, విపక్షాల మధ్య మరింత రాజకీయ పోరు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# షాకిచ్చిన ఇరాన్.. హార్మూజ్ జలసంధి మళ్లీ మూసివేత.. అమెరికా వైఖరే కారణం



ప్రపంచానికి ఇరాన్ మరోసారి షాకిచ్చింది. హార్మూజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే తిరిగి మూసేసింది. అమెరికా అనుసరిస్స్తు?న్న విధానమే దీనికి కారణమని ఆరోపించింది. హార్మూజ్ జలసంధిని మూసేస్తున్నట్లు ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. ఇటీవల హార్మూజ్ జలసంధిని అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. అయితే, ఇరాన్ హార్మూజ్ జలసంధిని తెరిచినప్పటికీ, అమెరికా మాత్రం ఈ దిగ్బంధనాన్ని తొలగించలేదు. పైగా తమ నౌకల్ని అమెరికా అడ్డుకుంటోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని తిరిగి మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దిగ్బంధనం పేరుతో సముద్రంపై అమెరికా దోపిడీ, దౌర్జన్యానికి పాల్పడుతోందని ఇరాన్ ఆరోపించింది. అమెరికాతో కుదిరిన ఒప్పందం మేరకు హార్మూజ్‌ను తెరిచామని, అయితే, ఈ ఒప్పందాన్ని అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ విమర్శించింది. హార్మూజ్‌ను ఇరాన్ తిరిగి మూసివేదయంతో మళ్లీ గతంలోలాగే ఇరాన్ సెంట్రల్ మిలిటరీ కమాండ్ పూర్తి పర్యవేక్షణ చేపడుతోంది. సముద్ర జలాలపై గట్టి నిఘా ఉంటుందని తెలిపింది. ఇరాన్ నిర్ణయంతో ఈ జలసంధి నుంచి నౌకల రవాణా నెమ్మదించింది. హార్మూజ్‌ను అమెరికా దిగ్బంధించినంతకాలం తాము జలసంధిని మూసివేసి ఉంచుతామని ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ విషయంలో అమెరికా వైఖరి భిన్నంగా ఉంది. తమతో ఒప్పందం కుదుర్చుకునే వరకు హార్మూజ్ దిగ్బంధనం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇదే సమయంలో ఇరాన్ తమ దేశంలోని పలు ఎయిర్‌పోర్టులను తిరిగి తెరుస్తున్నట్లు ప్రకటించింది. తూర్పు మార్గంలో అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అనుగుణంగా అనుమతులిస్తున్నట్లు ఇరాన్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. హార్మూజ్‌కు సంబంధించి.. దీన్ని ఇంకొంతకాలం ఇలాగే మూసి ఉంచితే ప్రపంచం మళ్లీ సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. చమురు ధరలు కూడా భారీగా పెరుగుతాయి.

# ఉద్యమం చేసిన సాధించిన తెలంగాణను తేజస్వీ అవమానించారు

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆయన అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు కూడా మెదపలేదని విమర్శించారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల్లో ఉండకూడదని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని విపక్షాలు అడ్డుకున్నాయని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకుంటే కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా డీలిమిటేషన్‌తో కలిపి మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.

# రేవంత్ సభను విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి** – విజయవంతం చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథనిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం కాటారంలో జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, ఆయనతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, దానికి రైతు భరోసా పథకమే నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా బాధ్యతలను కేటాయించిన ఆయన, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను, పార్టీ శ్రేణులను కోరారు. కాటారం సభ ద్వారా రైతులకు భరోసా కల్పించడమే కాకుండా, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటి చెప్పబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఒప్పందం కుదరకుంటే మళ్లీ బాంబులే

**మొదటిపేజీ తరువాయి** – తరలించడానికి ఒప్పుకుందని ఆయన ప్రకటించారు. ఒప్పందం పూర్తయ్యే వరకు ఇరాన్‌పై నావికాదళ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా అధ్యక్షుడు చెప్పిన ఏడు విషయాలూ అబద్ధాలేనని ఇరాన్ ప్రధాన రాయబారి మొహమ్మద్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. "శుద్ధిచేసిన యురేనియం మాకు ఇరాన్ గడ్డతో సమానం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాకు తరలించే ప్రసక్తే లేదు" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ మంగళవారంతో ముగియనుండగా, ట్రంప్ విధించిన బుధవారం గడువుతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తదుపరి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికాకు యురేనియం ఇచ్చేది లేదు.. తేల్చి చెప్పిన ఇరాన్

**మొదటిపేజీ తరువాయి** – ఛానెల్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై బఘాయి స్పష్టతనిచ్చారు. హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలకు పూర్తిస్థాయిలో రాకపోకలు కొనసాగుతాయని చెప్పడం కొత్త దౌత్యపరమైన ఒప్పందంలో భాగం కాదని తెలిపారు. ఏప్రిల్ 8న అమెరికాతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మేరకే ఈ ప్రకటన చేశారని వివరించారు. ఈ ఒప్పందాన్ని లెబనాన్‌కు వర్తింపజేయడంలో అమెరికా విఫలమైందని ఇరాన్ ఆరోపించింది. హార్మూజ్ జలసంధిలో అమెరికా నావికా దళం దిగ్బంధనాన్ని కొనసాగిస్తే, తాము కూడా ప్రతిచర్యలు తీసుకుంటామని బఘాయి హెచ్చరించారు. ఇరాన్‌పై సంయుక్త దాడుల నేపథ్యంలో ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ ఈ జలసంధిలో ఇజ్రాయెల్, అమెరికా నౌకలపై ఆంక్షలు విధించింది. దీనికి ప్రతిగా ఇరాన్ ఓడరేవులకు వచ్చే నౌకలను అమెరికా అడ్డుకుంటోంది. ప్రస్తుతం పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, ఇరాన్ ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఈ ప్రయత్నాలు సాగుతున్నాయని బఘాయి తెలిపారు.

# అంబటి రాంబాబు నిరాహారదీక్ష

**మొదటిపేజీ తరువాయి** – కూటమి ప్రభుత్వంపై, పోలీసు వ్యవస్థపై నిప్పులు చెరిగారు. "చంద్రబాబును దూషించాననే సాకుతో నన్ను అరెస్ట్ చేసి 18 రోజులు జైల్లో ఉంచారు.. మరి నా ఇంటిపై దాడి చేసి కార్లు, ఫర్నీచర్ ధ్వంసం చేసిన వారిని కనీసం 18 నిమిషాలైనా లోపల వేశారా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ దాడి అంతా పోలీసుల కళ్లముందే జరిగిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి వెనుక నారా లోకేశ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ల హస్తం ఉందని అంబటి ఆరోపించారు. గుంటూరులో ఇళ్లపై దాడులు చేసే సంస్కృతిని పెమ్మసాని తీసుకొచ్చారని విమర్శించారు. తనను అరెస్ట్ చేసిన సమయంలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో 'కస్టోడియల్ టార్చర్'కు గురిచేసే ప్రయత్నం జరిగిందని, ఆ గాయాలు ఇంకా మానలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "నన్ను భయపెట్టాలనుకోవడం మీ పొరపాటే.. ప్రాణాలకు తెగించైనా న్యాయపోరాటం చేస్తాను. ఎవరినీ వదిలిపెట్టను" అని హెచ్చరించారు. ఈ దీక్షకు ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వైసీపీ నేతలు నూరి ఫాతిమా, డైమండ్ బాబు తదితరులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.

## హార్మూజ్ మళ్లీ మూసివేత ఇరాన్ సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి** – తమ ఓడరేవులకు వచ్చే నౌకలపై అమెరికా నేవీ దిగ్బంధనాన్ని కొనసాగించడమే ఈ నిర్ణయానికి కారణమని, ఇచ్చిన మాటను అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ ఆరోపించింది. "ఇరాన్ నౌకలకు స్వేచ్ఛా రవాణాను అమెరికా పునరుద్ధరించే వరకు ఈ పరిస్థితిలో మార్పు ఉండదు. హార్మూజ్ జలసంధి కఠినంగా నియంత్రించబడుతుంది'' అని ఇరాన్ సైనిక కమాండ్ తమ అధికారిక టెలివిజన్‌లో స్పష్టం చేసింది. ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, కేవలం రెండు రోజుల క్రితమే ఇరాన్ ఈ జలసంధిని తెరిచింది. అయితే, ఇరాన్‌తో విస్తృత ఒప్పందం కుదిరే వరకు నేవీ దిగ్బంధనం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. పర్షియన్ గల్ఫ్ నుంచి ఆయిల్ ఎగుమతులకు హార్మూజ్ జలసంధి ప్రధాన మార్గం. ప్రపంచ ఆయిల్ రవాణాలో దాదాపు 20 శాతం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇరాన్ తాజా నిర్ణయంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని, ఇది ప్రపంచ ఆయిల్ ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఓటర్ల జాబితా వివాదం: సోనియా గాంధీపై కేసు.. నేడు ఢిల్లీ కోర్టులో విచారణ



**మొదటిపేజీ తరువాయి** – సోనియా గాంధీపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు శనివారం విచారణ చేపట్టనుంది. ఈ కేసులో ఇప్పటికే పిటిషనర్ తరఫు వాదనలు ముగియగా, సోనియా గాంధీ తరఫు న్యాయవాది వాదనలు ఇంకా పూర్తి కాలేదు. రౌస్ అవెన్యూ కోర్టులో ఈ కేసుపై మార్చి 30న పాక్షికంగా విచారణ జరిపిన న్యాయస్థానం, తదుపరి విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేసింది. భారత పౌరసత్వం లేని సమయంలో సోనియా గాంధీ పేరు ఓటర్ల జాబితాలో ఎలా చేరిందనే దానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ జరపాలని కోరుతూ న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశీ పౌరురాలి పేరును ఫోర్జరీ పత్రాలు లేదా మోసపూరిత మార్గాల ద్వారానే ఓటర్ల జాబితాలో చేర్చి ఉంటారని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. ఇందుకు ఆధారంగా ఎలక్టోరల్ రోల్స్ సర్టిఫైడ్ కాపీలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. అయితే, ఈ ఆరోపణలను సోనియా గాంధీ కొట్టిపారేశారు. ఇవి పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, నిరాధారమైనవని తన సమాధానంలో పేర్కొన్నారు. పౌరసత్వానికి సంబంధించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి, ఎన్నికల జాబితా వివాదాలు ఎన్నికల సంఘం పరిధిలోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు. ఫోర్జరీకి సంబంధించి ఎలాంటి విశ్వసనీయమైన ఆధారాలు సమర్పించలేదని, ఇది న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని వివరించారు. గతంలో మేజిస్ట్రేట్ కోర్టు ఈ ఫిర్యాదును కొట్టివేయగా, పిటిషనర్ రౌస్ అవెన్యూ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, డిసెంబర్ 9, 2025న సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది.

## చిడిగుమ్మలలో చలివేంద్రం ప్రారంభం- మజ్జిగ పంపిణీ

-వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన



**గొలుగొండ ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం చీడిగుమ్మల సచివాలయం వద్ద శనివారం పంచాయతీ కార్యదర్శి సత్య గౌరీ చలివేంద్రాన్ని ప్రారంభించారు. పెరుగుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని ఉపశమనం కల్పించేందుకు మజ్జిగతో పాటు తాగునీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ద్వారా రోజువారీగా గ్రామస్తులు, రహదారిపై ప్రయాణించే వారు దాహార్తిని తీర్చుకోవచ్చని ఆమె తెలిపారు. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, తగినంత ద్రవపదార్థాలు తీసుకోవడం, మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లడాన్ని తగ్గించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక యువకులు పాల్గొని చలివేంద్రం నిర్వహణలో సహకారం అందించారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## నీటి సంరక్షణపై కొత్తమల్లంపేటలో అవగాహన కార్యక్రమం

-"స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర"లో భాగంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించిన పంచాయతీ కార్యదర్శి శ్రీను





**గొలుగొండ ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కొత్తమల్లంపేట గ్రామం ఉపాధి పని వద్ద "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం భాగంగా నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి శ్రీను నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు నీటి వనరులు అందుబాటులో ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలని, వృథా వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ఇంటి స్థాయిలోనే నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించడం ఎంతో ముఖ్యమని వివరించారు. అలాగే వర్షపు నీటిని సేకరించడం, చెరువులు--కుంటలను సంరక్షించడం వంటి చర్యల ప్రాధాన్యతను గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం ఉపాధి హామీ కార్మికులతో నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వి. బాబ్జి, గ్రామ సిబ్బంది, ఉపాధి కార్మికులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసే కార్యక్రమమే ప్రజా దర్బార్,ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు,ఏప్రియల్ 18(అఖండ భూమి న్యూస్):** ప్రతి అధికారి బాధ్యతతో, పారదర్శకంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. శనివారం ఎమ్మెల్యే ఆలమూరులో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు బండారు శ్రీనివాస్ స్వయంగా ప్రజలతో మమేకమై వారి వద్ద నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకోవాలని, వెంటనే చర్యలు తీసుకోవాలనే సంకల్పాన్ని ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతిబింబించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం32 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధైర్యంగా ముందుకు రావాలి మహిళలు..

.శక్తి టీం అవగాహన కార్యక్రమంలో సీ.ఐ,జయరాముడు...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలోని ఎం.పీ.డీ.వో కార్యాలయంలో శనివారం శక్తి టీం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో సీ.ఐ,జయరాముడు మహిళలకు ధైర్యం,భద్రతపై కీలక సూచనలు చేశారు.మహిళలు ఎలాంటి సమస్యలు వచ్చినా భయపడకుండా ధైర్యంగా ముందుకు రావాలని,న్యాయం కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు.మహిళలపై వేధింపులు,దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఇటువంటి ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని సూచించారు.శక్తి టీం మహిళలకు అండగా నిలుస్తుందని,ప్రతి సమస్యను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అత్యవసర సేవల కోసం112,181 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించు కోవాలని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.బాలికల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు,పోలీసు సిబ్బంది,స్థానిక అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్,శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా గండేపల్లి ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** టిడిపి యువ నాయకులు, భారతీయ ధర్మా పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమించిన విషయం అందరికీ తెలిసిందే అప్పటినుండి పలువురు ప్రముఖులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. శనివారం గండేపల్లి మండలం జడ్ రాగంపేట శివారు ఆయన కార్యాలయంలో పాలచర్ల చౌదరిని ఘనంగా సత్కరించి జ్ఞాపికఅందించిశుభాకాంక్షలు తెలియజేసిన గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి యువ నాయకులు మరియు భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమితులవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఆయన చేసే సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దైవ సంకల్పంతో కూడిన పదవి పొందడం ఆనందకరమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, గండేపల్లి సొసైటీ డైరెక్టర్ కంటిపూడి రామారావు, చిటికెల కన్నబాబు, ఉప్పలపాటి రాంబాబు, పైలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల పెంపు ప్రజల కనీస బాధ్యత : ప్రత్తిపాటి

ప్రభుత్వ భవనాలతో పాటు ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండాలి.


ఎల్ నినో, వాతావరణ మార్పులతో భవిష్యత్ లో నీటి కొరత ఏర్పడవచ్చు.


ప్రజలు నీటి పొదుపుతో పాటు.. నీటి సంరక్షణపైనా దృష్టి పెట్టాలి.

పరిశుభ్రత.. నీటి భద్రతను ప్రజల జీవన విధానంగా మారాలి.

స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

పారిశుధ్య సిబ్బంది, ప్రజలతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే.



**చిలకలూరిపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** పరిశుభ్రత..నీటి భద్రతను ప్రజలు తమ జీవనవిధానంగా మార్చుకోవాలని, భూగర్భ జలాల పెంపు దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని, నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, పారిశుధ్య సిబ్బంది, ప్రజలతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో తవ్విన ఇంకుడు గుంతను పరిశీలించారు. అనంతరం నీటి భద్రత.. పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్, సచివాలయ సిబ్బందికి ప్రత్తిపాటి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జల సంరక్షణ చర్యల్ని సమర్థవంతంగా అమలుచేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచారని, గతంలోనే ఆయన ఇంకుడు గుంతల తవ్వకంపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని, జన్మభూమి కార్యక్రమంతో నీటి పొదుపు మార్గాలను ప్రజలు పాటించేలా చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజలు పరిసరాల శుభ్రతపై ఎంత శ్రద్ధ పెడుతున్నారో, నీటిభద్రతపైనా అంతే శ్రద్ధ పెట్టాలని, ఆ దిశగా మున్సిపల్ , స్వర్ణ వార్డు సిబ్బంది ప్రజల్లో అవగాహన పెంచాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంత ఉండేలా చూడాలని, వర్షపు నీటితో పాటు, ఇళ్లలో వాడుకునే వృథానీరు కూడా భూమిలోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు.స్వచ్ఛ చిలకలూరిపేట ర్యాంకింగ్స్ లో మన మున్సిపాలిటీ రాష్ట్రంలోనే రెండోస్థానంలోనిలిచిందన్న ప్రత్తిపాటి. ప్రజలు, పురపాలక సిబ్బంది సంయుక్త సహకారంతోనే ఇది సాధ్యమైందన్నారు. భవిష్యత్ లో రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలవాలన్న లక్ష్యంతో పురపాలక సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, లక్ష్యసాధనకు ప్రజలు కూడా నిబద్ధతతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, ఎమ్మార్వో మహమ్మద్ హుస్సేన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలమే జీవం...జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి...!! ఎమ్మెల్యే గిత్త



**నందికొట్కూరు ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో 13వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార పథకం కింద వార్డులోని ప్రజలకు తాగునీటి అవసరాల కోసం మంచినీటి బోరును ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఈరోజు జలం జీవం కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య వార్డు ప్రజలకు అంకితం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ జలమే జీవం జీవమే జల సంరక్షణకు మూలం అనే చైతన్యం ప్రతి ఒక్కరిలో రావాలి అన్నారు.ప్రతి కుటుంబానికీ తగినంత తాగు నీరు అందించాలనే ఆశయానికి క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వం చేపడుతుంది ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో తగినంతగా ఉపరితలంలో లభించే నీరు లభ్యత లేకపోవడం,భూగర్భ జలాలు అడుగంటి పోవడం కీలకమైన సమస్యలుగా ఉన్నాయి అని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పేర్కొన్నారు.లభ్యతగా ఉన్న నీరు కూడా ఎక్కువగా కాలుష్యం బారిన పడుతోంది.నందికొట్కూరు పట్టణంలో వేసవిలో నీటి సమస్యను తీర్చేందుకు తాగునీటి బోర్లు పునరుద్ధరణకు ప్రణాళికలు వేస్తున్నాం అన్నారు.మారుతున్న సాంకేతికను ఎప్పటికప్పుడు వినియోగించుకొని నీటి కొరత తీర్చేందుకు,నీటి సంరక్షణ చర్యలు చేపట్టేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నాం.మరి ముఖ్యంగా నీటి సంరక్షణ చర్యల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం'అని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పేర్కొన్నారు.అనంతరం:స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని తడి,పొడి చెత్త కుండీల వాడకం,పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రతల ప్రాముఖ్యతపై13 వార్డు ప్రజలతో నాయకులతో అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.అలాగే నందికొట్కూరు మున్సిపాలిటీకి కొత్తగా 13 చెత్త కుండీలను మున్సిపల్ కమిషన్ కి ఎమ్మెల్యే గిత్త.జయసూర్య చేతుల మీదుగా అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి నారా.చంద్రబాబు నాయుడు ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు,మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది.

# పడమర మాధవరం -1 ఎత్తిపోతల పథకంలో 4 ఇంజన్లు,ట్రాన్స్ఫారం ఎత్తుకుపోయినా స్పందించరా..?

సి.పి.ఐ (ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్

4 ఇంజిన్లు,ట్రాన్స్ఫారం చోరీకి గురయ్యాయి....!!


254 లక్షల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నిధులతో కొనుగోలు చేశారు...!!

మాధవరం,రేపూడి గ్రామ రైతులలో ఎస్టీలు137 మంది,ఇతరులు12 మంది,మొత్తం149 మంది సాగునీరు అందించాలని లక్ష్యంతో లిఫ్టను ప్రారంభించారు...!!


2018 నుండి నేటి వరకు అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల కోటి రూపాయలు ప్రభుత్వ ఆస్తి లూటీ...!!

భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు గురికాకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి...!!

సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ డిమాండ్...!!







**నందికొట్కూరు ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీ.ఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండలం పడమర మాధవరం-1వద్ద మైలవరం బ్రాంచ్ కెనాల్ పై 8,093 కిలోమీటర్లో 656 ఎకరాలకు ఎత్తిపోతల ద్వారా నీరు అందించటానికి ప్రభుత్వం చేసిన కృషి నేడు నిర్వీర్యం అయిందని నాలుగు ఇంజన్లు,ట్రాన్స్ఫార్మర్ చోరీకి గురి అయ్యాయని తమ పరిశీలనలో వెల్లడైనట్లు సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.హరినాథ్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.రూ 254 లక్షల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వ టీ.ఎస్పీ నిధులతో ఏర్పాటు చేయబడి,వెస్ట్ మాధవరం రేపూడి గ్రామాల రైతుల్లోఎస్.టి137 మంది,ఇతరులకు12 మందికి మొత్తం149 మందికి సాగునీరు అందించే లక్ష్యంతో లిఫ్ట్ ప్రారంభించబడింది.రెండో పంటకు నీరు అందటం వల్ల ఈ ప్రాంతంలో వలసలు నివారించబడ్డాయి.ఏడుగురు సభ్యులతో నిర్వహణ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఊరికి దూరంగా ఉండటం వల్ల కనీస రహదారి కూడా దీనికి లేకపోవటం వల్ల దీని నిర్వహణ లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని డి.హరినాథ్ అన్నారు.కనీసం సీ.సీ కెమెరాలు కూడా లేకపోవడంతో దొంగలు దీన్ని అవకాశం గా తీసుకొని షెడ్డు తాళాలను పగలగొట్టి మూడు పెద్ద ఇంజన్లు ఒక చిన్న ఇంజన్ తో సహా దొంగిలించారన్నారు.విద్యుత్ సరఫరా లేక పోవడం వల్ల ట్రాన్స్ఫార్మర్ లోని వైరులన్నీ కట్ చేసి ఎత్తుకెళ్లిపోయారు.ఇంత జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం కనీసం పట్టించుకోలేదని డి.హరినాథ్ విచారం వ్యక్తం చేశారు.ఇదే గ్రామంలో మూడు ప్రైవేటు వ్యక్తుల ట్రాన్స్ఫారాలు చోరీకి గురైనట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన17 ట్రాన్స్ఫారాలు దొంగిలించబడ్డాయని తెలుస్తోందన్నారు.సాగరు కాలువ కింద భూములు కోల్పోయిన గిరిజనులు ఎత్తి పోతల పథకాలు మంజూరు చేయాలని మా భూములకు నీరు ఇవ్వాలని రాస్తా రోకోలు ధర్నాలు ఆందోళన ఫలితంగా ఏర్పడ్డ రెండు ఎత్తిపోతల పథకాలు నేడు మూత పడ్డాయి.గిరిజనులు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతం ఒకప్పుడు ఆదర్శ మండలంగా ప్రకటించబడింది.ఇది ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ ఎస్టీల ఓట్లు కీలకంగా మారుతున్నాయ న్నారు.ఈ ఎత్తిపోతల పథకాలు రాకముందు సాగునీరు లేక పొట్ట చేత పట్టుకుని బ్రతుకు తెరువు కోసం లంబాడీలు తూర్పు కృష్ణా ప్రాంతాలకు వలస వెళ్లేవారు.సాగర కాలువ రావడంతో ఒక పంటకు నీరు అందటంతో వలసలు నివారించ బడ్డాయని డి.హరినాథ్ అన్నారు.2018 నుండి నేటి వరకు అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లకోటి రూపాయలు పైగా ప్రభుత్వ ఆస్తులు లూటీ చేయ బడ్డాయన్నారు.ఈ విషయం తెలిసి నిజ నిర్ధారణగా సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్,అఖిల భారత కిసాన్ మహాసభ నేతలు డి.హరినాథ్,బీపీక్లానాయక్,భూక్యా హరిచందు,పి.గోవిందు తదితరులు ఆ గ్రామంలో పర్యటించి రైతులతో కలిసి లిఫ్ట్ ప్రాంతాన్ని సందర్శించి లిఫ్ట్ వాచ్మెన్ ని విచారించగా ఎత్తుకెళ్లిన మాట వాస్తవమేనని ఏ.కొండూరు పోలీసులకు కూడా రిపోర్టు చేశామని ఏ.ఈ వాళ్లు వచ్చి చూసి వెళ్లారని రికవరీ కాలేదని,లిఫ్ట్ దగ్గరకు వెళ్ళటానికి కనీసం రహదారి కూడా లేదని,సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని నైట్ వాచ్మెన్ పెట్టాలని చెప్పారని డి.హరినాథ్ అన్నారు.స్థానిక శాసనసభ్యులు కొలికపూడి.శ్రీనివాసరావు తక్షణ మే ఈ లిఫ్ట్ ను సందర్శించి 150 మంది రైతులకు ఉపయోగపడే ఈ పథకాన్ని తిరిగి కొనసాగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించి భవిష్యత్తులో ఇలాంటి చోరీలకు గురికాకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.హరినాథ్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే సాగుదారులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలి



**జి.మాడుగుల, ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** జి మాడుగుల మండలం సింగర్భ పంచాయతీ కర్ణికలంక గ్రామములో ఈరోజు పిచికారి చేయడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, మరిగించిన నీరు త్రాగాలని, ఇంటి పరిసరల ప్రాంతాలలో నీటి గుంటలు ఉండకుండా చూడాలని పశువుల పాకలు ఇంటికి దగ్గరలో ఉంచకూడదని, నిలువ ఉంచిన ఆహార పదార్థాలు తినరాదని సీజనల వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, టైఫాయిడ్, డయేరియా, వంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయరాదని నాటు మందులు వాడరాదని గ్రామాలలో ఎవరు అనారోగ్యంతో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్, డాక్టర్ ఇందిరా, సబ్ యూనిట్ ఆఫీసర్ నీలకంఠం నాయుడు హెల్త్ అసిస్టెంట్ శోభన్ బాబు పాల్గొన్నారు.

## ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్గా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి గడ్డ మనుగు రవికుమార్ నియామకం






**ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలానికి చెందిన జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి గడ్డ మనుగు రవి కుమారుని ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ దేవస్థానం బోర్డు మెంబర్గా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మరియు వేలేరుపాడు మండల జనసేన పార్టీ వీర మహిళలు కుక్కునూరు మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరుపాడు మండల జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు కుక్కునూరు మండలం జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జనగణనతో పేదల జీవితాల్లో అనూహ్య మార్పులు : ప్రత్తిపాటి

### ప్రజలకు పారదర్శక సేవలు.. మౌలిక వసతుల కల్పన.. ఉపాధి అవకాశాల పెంపునకు జనగణన ఉపకరిస్తుంది

### జనగణనలో స్వయంగా తన వివరాలు నమోదు చేసుకున్న మాజీమంత్రి

### సెల్ఫ్ ఎన్యూమరేషన్ (జనగణన) అవగాహన కార్యక్రమంలో ప్రత్తిపాటి

**చిలకలూరిపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పథకాల అమల్లో పారదర్శకత.. మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపునకు జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ఎంతగానో ఉపకరిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. శనివారం చిలకలూరిపేట మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన జనగణన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి, తొలుత తన వివరాలను స్వయంగా ల్యాప్ ట్యాప్ లో నమోదు చేశారు. అనంతరం జనగణన కార్యక్రమ యొక్క ప్రధానోద్దేశం..ప్రభుత్వాల లక్ష్యంపై పురపాలక మరియు సచివాలయ సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు. 2011 నాటి జనాభా లెక్కలతో ఇప్పుడున్న పరిస్థితులకు తగినట్టు ప్రజలకు సరైన ప్రయోజనాలు అందడం లేదని, ప్రజల మేలుకోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాజాగా జనగణన ప్రారంభించాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు.



**రాష్ట్ర అభివృద్ధి.. ప్రజా సంక్షేమం నిరంతర ప్రక్రియ**

జనగణన ప్రక్రియ ప్రజలు, ముఖ్యంగా పేదల జీవితాల్లో అనూహ్య మార్పులు తీసుకొస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. పేదల అర్హతను గుర్తించి.. వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి దోహదపడే ప్రభుత్వ పథకాలు వారికి సకాలంలో అందించేందుకు జనగణన సమాచారం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. అదే విధంగా జనాభాను బట్టి వారు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతుల్ని అభివృద్ధి చేయడం.. యువత విద్యార్హతలు. వారికి అవసరమైన ఉపాధి కల్పన అవకాశాలను వారికి చేరువ చేసేందుకు దోహదపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిర్దిష్ట పరిమితి, కొలమానం అనేవి ఉండదని, అదొక నిరంతర ప్రక్రియని, అది సజావుగా, సకాలంలో జరగాలన్న సదుద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణనకు శ్రీకారం చుట్టాయని ప్రత్తిపాటి




వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భవిష్యత్ లక్ష్యమైన విజన్ -2047 సాకారంలో జనగణన కీలకంగా నిలుస్తుందన్నారు. ప్రజలు నిస్సంకోచంగా అధికారులు, సిబ్బందికి తమ వివరాలు అందచేయాలని, ప్రజల అర్హతలు, రాష్ట్ర ప్రభుత్వాల అవసరాలను బట్టే భవిష్యత్ లో కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ,షేక్ మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, ఎమ్మార్వో మహమ్మద్ హుస్సేన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామివారిని దర్శించుకున్న బండారు శ్రీనివాస్



**ఆలమూరు,ఏప్రియల్ 18(అఖండ భూమి న్యూస్):**కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ఆలమూరులోని శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 5126 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రం ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తూ భక్తుల కోరికలను తీర్చే దివ్యస్థలంగా ప్రసిద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్, ప్రధాన అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, పలువురు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ అర్చకులు జనార్ధన స్వామి వారి క్షేత్ర మహిమ, ఆలయ విశిష్టత, పురాణ ప్రాశస్త్యం, వేల ఏళ్ల చారిత్రక నేపథ్యాన్ని బండారు శ్రీనివాస్‌కు వివరించారు. ఈ దేవస్థానం కేవలం ఆలమూరుకే కాకుండా మొత్తం కోనసీమ



ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, ప్రతి ఏడాది వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం తరలివస్తారని తెలిపారు.ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ జనార్ధన స్వామి వారి కటాక్షం ఉన్న చోట ఎల్లప్పుడూ శాంతి, శ్రేయస్సు, సుభిక్షం నెలకొంటాయని అన్నారు. స్వామివారి మహిమ అపారమని, ఎన్నో తరాలుగా భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టిన ఈ దేవస్థానం ఎంతో గొప్పదని కొనియాడారు. భక్తుల మనోభీష్టాలను నెరవేర్చే కలియుగ దైవంగా జనార్ధన స్వామి ప్రసిద్ధి చెందారని, ఇలాంటి మహిమాన్వితమైన ఆలయాన్ని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్, అర్చకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఆలయ ప్రాంగణ పరిశుభ్రత, భక్తులకు సదుపాయాల విస్తరణ, సంప్రదాయ పరిరక్షణలో వారి కృషి ఆదర్శప్రాయమని అన్నారు.ఇలాంటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, జనార్ధన స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బండారు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఆలయ వైభవం మరింత పెరిగేలా ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూరపురెడ్డి సత్య, సంగీత్ సుభాష్, నల్ల వెంకన్న, గారపాటి శ్రీనివాస్ చౌదరి, బొక్క ఆదినారాయణ, పడాల అమ్మిరాజు, చల్ల వెంకటేశ్వరరావు, సిరినేడి పట్టాభి, గణపతి, నాగిరెడ్డి మహేష్, కోన దత్తుడు,భక్తులు, ఆలయ సేవకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలే స్వర్ణాంధ్రకు బలమైన పునాది,ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు,ఏప్రియల్ 18(అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జలవనరులను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన జీవనాన్ని అందించవచ్చని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఆలమూరులో ఎంపీడీవో ఏ.రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్‌తో కలిసి పాల్గొన్నారు. స్థానిక చెరువు పరిసరాలను స్వయంగా శుభ్రపరిచి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం చెత్త ఇస్తే సరుకులు అందించే 'స్వచ్ఛ రథం'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన గ్రామాల అభివృద్ధి పరిశుభ్రతతోనే ప్రారంభమవుతుందని, చెరువులు, కాలువలు, జలవనరులు కాపాడుకోవడం అంటే మన జీవనాధారాన్ని రక్షించుకోవడమేనని తెలిపారు. ప్లాస్టిక్ వల్ల భూమి, నీరు, జీవజాలం తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలంటే ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి పరిశుభ్రత ప్రారంభం కావాలని సూచించారు. ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికలో భాగంగా 'జలధార' పేరుతో నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. నీటి వనరులను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత



మాత్రమే కాదని, ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ రథాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, జలవనరుల సంరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక ప్రజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, పెన్షన్లు, గృహ నిర్మాణాలు, సాగునీటి సమస్యలు, విద్యుత్, కాలువల మరమ్మతులు వంటి పలు అంశాలపై ప్రజలు తమ వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. మొత్తం సుమారు 25 సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. ప్రతి సమస్యను ఎమ్మెల్యే శ్రద్ధగా విని సంబంధిత శాఖల అధికారులను వెంటనే స్పందించేలా ఆదేశించారని




పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను ఆలస్యం చేయకుండా తక్షణ పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే స్పష్టంగా సూచించారని తెలిపారు. చిన్న సమస్య అయినా నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు వేగంగా సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని అన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలను ముందుగానే గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు తహసీల్దార్ ప్రకాష్ బాబు,స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, కూటమి నాయకులు,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగువానిలంకలో రిలయన్స్ ఆధ్వర్యంలో రూ.63.80 కోట్లతో గ్రోయన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు భూమి పూజ





**ఆలమూరు,ఏప్రియల్ 18(అఖండ భూమి న్యూస్):**బడుగువానిలంక గ్రామంలో గౌతమీ నదిలో రిలయన్స్ పైప్లైన్ ఇండియా లిమిటెడ్ రూ.63.80 కోట్లతో చేపట్టిన నాలుగు గ్రోయన్ల నిర్మాణానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ తో కలిసి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగువానిలంక గ్రామంలో రిలయన్స్ కంపెనీ వారిచే పైప్లైన్ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, నదీ కోత నివారణ కోసం ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. నదీ పాతానికి గురవుతున్న రైతుల భూముల పరిరక్షణ కోసం గ్రోయన్ల నిర్మాణంతో రక్షణ గట్లు పటిష్టపరిచే చర్యలు చేపడుతున్నామన్నారు. ఐఐటి మద్రాస్ వారి చేత గ్రోయిన్ల డిజైన్లను పరిశీలింపచేసినట్లు తెలిపారు. గోదావరి నది దాటుతున్న పైప్లైన్ ని దెబ్బతినకుండా ప్రతిష్టపరుచుకోవడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నది వేగంగా ప్రవహించినపుడు రైతుల భూములు ఒడ్డులు విరిగిపోయి నదీపాతానికి గురవుతున్నాయని,గతంలో గట్టు నిర్మించినా పూర్తిగా నదీపాతాన్ని నివారించలేకపోయిందన్నారు. ఈ సమస్యపై మరింత లోతుగా ఆలోచించి నాలుగు గ్రోయిన్లను పొడవుగా గోదావరిలోకి నిర్మించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ తాళ్ళరేవు నుంచి మొదలుకొని గుజరాత్ వరకు వెళ్తుందన్నారు. గోదావరి వరద నీరు వేగంగా వచ్చినప్పుడు లంక భూములు దెబ్బతినడమే కాకుండా,ఈ పైప్ లైన్ సైతం దెబ్బతినే అవకాశం ఉందన్నారు.గోదావరి తీరంలో ఈ పైప్లైన్ దెబ్బతింటే మొత్తం గ్యాస్ సరఫరాయే ఆగిపోయే పరిస్థితి ఉందన్నారు. దీన్ని గమనించి వరదలు రాకముందే తక్షణ రక్షణ చర్యలు తీసుకోవాలని,దాన్ని కాపాడుకోవడం కోసం అత్యవసరంగా ఈ పనులు ప్రారంభించాలని రిలయన్స్ సంస్థ వారు ఈ పనులు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. బడుగువానిలంకకు చెందిన రైతులు ఎప్పటినుంచో నదీకోతను నివారించాలని కోరుతున్నారని,దానికి తగ్గట్టుగా గ్రోయన్ల నిర్మాణం జరుగుతుందన్నారు.గతంలో గట్లు నిర్మించినప్పుడు లోటుపాట్లు జరిగాయని, అప్పట్లో నాణ్యతతో కూడిన పనులు జరగలేదని, అందుకే వరద ప్రభావానికి గురై అవన్నీ దెబ్బతిన్నాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన దృష్టికి స్థానికులు తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పటి పనులు ఏమాత్రం రాజీ లేకుండా నాణ్యతతో కూడి, ఎక్కడ లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. రిలయన్స్ పైప్ లైన్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఈ పనులు చేపడుతూ ఉన్నందుకు వారికి అభినందిస్తున్నానన్నారు. రైతులందరికీ ఈ కార్యక్రమం ద్వారా మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ సత్యవేణి గెద్దాడ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** టిడిపి యువ నాయకులు, భారతీయ ధర్మా పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అన్నవరం దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమించిన విషయం అందరికీ తెలిసిందే అప్పటినుండి పలువురు ప్రముఖులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. జగ్గంపేట ఆయన కార్యాలయంలో పాలచర్ల చౌదరిని ఘనంగా సత్కరించి జ్ఞాపికఅందించిశు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర గ్రీనింగ్ అండ్ డ్యూటీఫికేషన్ డైరెక్టర్ సత్యవేణి గెద్దాడ ఈ సందర్భంగా సత్యవేణి మాట్లాడుతూ టిడిపి యువ నాయకులు, భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వహక రాష్ట్ర అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి కి అన్నవరం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమితులవ్వడం, మా అందరికీ ఆనందంగా ఉంది అని ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఆయనకు ఈ పదవి లభించడం జరిగింది అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కష్టపడే వారిని గుర్తించి వారికి తగిన గౌరవం ఇస్తారని అది అందరికీ లభిస్తుందని అయితే అందరికి ముందు కొందరికి వెనక వస్తాయని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జోగంపేట జెడ్పీ హైస్కూలు"బడి పిలుస్తోంది" కార్యక్రమం ఘనంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్

-ఇంటింట ప్రచారం చేస్తూ విద్యార్థుల చేరికకు పిలుపు

-ప్రభుత్వ సదుపాయాలు, నాణ్యమైన విద్యపై అవగాహన





**గొలుగొండ ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగభూషణం ఆధ్వర్యంలో "బడి పిలుస్తోంది" నినాదంతో శనివారం ఎన్రోల్మెంట్ డ్రైవ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బృందంగా కొత్త జోగంపేట గ్రామంలో ఇంటింట ప్రచారం చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నాగభూషణం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా మిత్ర కిట్, మూడు జతల యూనిఫాం, షూస్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు వంటి సౌకర్యాలను వివరించారు. అలాగే పాఠశాలలో నాణ్యమైన బోధన, విశాలమైన తరగతి గదులు, సైన్స్-మాథ్స్ ల్యాబ్స్, క్రీడా మైదానం, ప్రత్యేక శిక్షణ వంటి సదుపాయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ గుడివాడ మురళీ, వైస్ చైర్మన్ సింహాచలం, సర్పంచ్ జువ్వల లక్ష్మి, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జీ, చిట్ల చలపతి ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురువు ఒక వెలుగు దీపం...!! సోమిరెడ్డి సేవలు తర తరాలకు ఆదర్శం...!! గుజ్జుల.గౌరీశ్వర నాయుడు

**నందికొట్కూరు ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పరిసర ప్రాంత విద్యా రంగానికి 36 దశాబ్దాల కాలం పాటు అసమానమైన సేవలు అందించిన ప్రముఖ ఉపాధ్యాయులు కురుకుంద సోమిరెడ్డి పదవీ విరమణ పొందిన సందర్భంగా ప్రభుత్వ టౌన్ మోడల్ స్కూల్,కర్నూలు నందు



ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలోముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజిక నాయకులు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని ఒక పవిత్రమైన బాధ్యతగా భావించి సోమిరెడ్డి తన జీవితాన్ని విద్యాదానానికి అంకితం చేశారని కొనియాడారు.సోమిరెడ్డి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న వేలాది మంది విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి సమాజానికి సేవలందిస్తున్నారని వక్తలు గుర్తు చేసుకున్నారు.గుజ్జుల.గౌరీశ్వర నాయుడు తన ప్రసంగంలో సోమిరెడ్డి ఒక కొవ్వొత్తిలా తనను తాను కరిగించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తులో వెలుగులు నింపారని,ఆయన చూపిన మార్గం ఎందరో విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసిందని అభివర్ణించారు.పదవీ విరమణ అనేది కేవలం విధి నిర్వహణకు మాత్రమేనని,ఆయన వెలిగించిన జ్ఞాన దీపాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని సభలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు.అనంతరం సోమిరెడ్డిని శాలువా మరియు పూల మాలలతో ఘనంగా సత్కరించి,ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో గడవాలని ఆకాంక్షించారు.గురువు వెళ్లిపోవచ్చు కానీ గురువు చూపిన దారి ఎప్పటికీ నిలిచిపోతుంది.అనే సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజలు,సామాజిక ప్రముఖులు,తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నాతవరంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



**నాతవరం ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా , డిప్యూటీ ఎంపీడీఓ ఎ , కూర్మారావు మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి పి పార్థసారథి తదితరులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని డిప్యూటీ ఎంపీడీఓ తెలిపారు. ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.చంద్రశేఖర్, ఏపిఎం ఎం.కనకరాజు, మండల పరిషత్ సిబ్బంది, మరియు వెలుగు కార్యాలయంసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తాపంలో ఉపాధి శ్రామికులకు అండగాఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

సీత ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మజ్జిగ పంపిణీ



**ఏలేశ్వరం, ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పనులు చేపడుతున్న ఉపాధి శ్రామికులకు మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని సీత ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.పెద్దనాపల్లి,యర్రవరం, రమణయ్యపేట,పేరవరం గ్రామాల్లో పనులు చేస్తున్న శ్రామికులకు మజ్జిగ అందజేయడం ద్వారా ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలిగించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పనిస్థలాలను పరిశీలించి శ్రామికులతో మాట్లాడారు.వేసవి కాలంలో పని చేస్తున్న వారు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఎండలో పని చేసే సమయంలో తలపై రక్షణ ఉండేలా చూసుకోవాలని,రోజుకు కనీసం ఐదు లీటర్ల వరకు మంచినీరు తీసుకోవాలని సూచించారు.దీంతో డీహైడ్రేషన్ సమస్యలు నివారించవచ్చని చెప్పారు.అలాగే వడగాల్పుల ప్రభావం తగ్గేందుకు చెవుల్లో దూది ఉపయోగించుకోవాలని సూచించారు.శ్రామికుల ఆరోగ్యం పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జికి పలువురు ఉపాధి శ్రామికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఏపీఓ,నాయకులు సుంకర సత్తిబాబు,యిజనగిరి శివ ప్రసాద్,బస్సా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు,కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలి

## సిపిఎం కార్యదర్శి వెంకటేశం డిమాండ్...

**భువనగిరి ఏప్రిల్ 18. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు వెన్నుముకగా నిలుస్తున్న వ్యవసాయం, వ్యవసాయం చేస్తున్న రైతులలో అత్యధిక శాతం కౌలు రైతులు మాత్రం నేటికీ అక్షరాల అదృశ్య సాగుదారులు గానే మిగిలిపోయారని సిపిఎం శాఖా కార్యదర్శి ఏదునూరి వెంకటేశం అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా అనాజిపురం గ్రామంలో అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ కౌలు రైతులు నేలతల్లిని నమ్ముకుని చెమటోడుస్తున్న, ప్రభుత్వ రికార్డులలో మాత్రం వారి ఉనికి శూన్యంగా మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 28 నెలల కిందట కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టక ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో కౌలు రైతులకు భరోసా ఇస్తామని వాగ్దానం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి ఏమాత్రం రాకపోవడం విచారకరమని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కవులు రైతులకు ఏడాదికి 15 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇది లక్షలాదిమంది కౌలు రైతులలో ఆశలు చిగురింప చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన, ఆ పథకం నేటికీ అమలుకు నోచుకోకపోవడం, కౌలు రైతులకు గుర్తింపు ప్రక్రియను ప్రారంభించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఒక కౌలు రైతు సాగు చేసే క్రమంలో మూడు ప్రధాన అర్జంకులను ఎదుర్కొంటున్నారని వివరించారు. మొదటిది పెట్టుబడి కష్టం, కవులు చేసే రైతులు నిరుపేదలే కాబట్టి వాళ్లకు పెట్టుబడి చాలా భారంగా మారుతుందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు,



పరువు కాటకాలతో పంట దెబ్బ తినడం, కష్టపడి పంట పండించిన కౌలు రైతుకు చివరకు మిగిలేది కన్నీరు, అప్పుల కుప్పేనని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటల విక్రయ సమస్యలు, ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేసేటప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకం తప్పనిసరి చేయడంతో కౌలు రైతు తన పంటను దళారులకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నదని అన్నారు. 2011 చట్టం ప్రకారం కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వడం వలన భూ యజమాని హక్కులకు ఎలాంటి భంగం కలగదని చెప్పిన విషయాన్ని సందర్భంగా ప్రస్తావించారు. ఇది కేవలం సాగు హక్కును మాత్రమే గుర్తించడం తప్ప, పట్టాదారు రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని స్పష్టం చేసినప్పటికీ గత, ప్రస్తుత ప్రభుత్వాలు కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపులు ఇవ్వకుండా మోసం చేస్తున్నాయని ఆరోపించారు. కౌలు రైతుల సంక్షేమం కేవలం మానవీయకోణం మాత్రమే కాదు, అది రాష్ట్ర ఆహార భద్రతతో ముడిపడి ఉన్న అంశం అని అన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా 2011 చట్టం ప్రకారం ఎల్ఇసి కార్డులు పంపిణీ చేసి, కౌలు గుర్తింపు కార్డు ఇవ్వడం వలన రైతులకు మారమని భూ యజమానులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. కౌలు దారుల చట్టానికి చిన్నపాటి సవరణలు చేసి, రైతుల భయాందోళనలను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కార్డు పొందిన ప్రతి కవులు రైతులకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. సాగు చేసే వారికి ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సాగు చేసేవారి పెట్టుబడి సాయం అందాలని సూత్రాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కౌలు రైతులకు ప్రత్యేకంగా 15000 రూపాయల సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత అని పిలుచుకునే నోటితోనే వారిని గుర్తింపు లేని కూలీలుగా చూడడం నాగరిక సమాజానికి తగదు అని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు కేవలం కాగితాల కే పరిమితం కాకుండా కార్డులను అందించి, 2011 చట్టాన్ని అమలు చేసి, కౌలు రైతులను తాగుదారులుగా గుర్తించడమే ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం అని అన్నారు. వెంటనే ప్రభుత్వం కవులు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు...

# అన్నవరంలో సిడిపివో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ

## అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు

**ప్రత్తిపాడు (అఖండభూమి న్యాస్ ఏప్రిల్ 18):** శంఖవరం మండలం అన్నవరంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం సిడిపివో పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం గర్భవతులు మరియు బాలింతల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని కూడా శంఖవరం సీడీపీఓ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో అన్నవరం దేవాలయ పరిసరాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన ఆహారపు జాగ్రత్తలు, గర్భిణీ స్త్రీలకు తప్పనిసరి వైద్య పరీక్షల ప్రాముఖ్యతపై వివరించారు.ప్రసవం తరువాత ముర్రిపాలు తక్షణమే పట్టించడం,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం,ఆ తర్వాత అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించడం వల్ల శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని తెలిపారు.0 నుండి 2 సంవత్సరాల మధ్య పిల్లల మెదడు అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతుందని పేర్కొంటూ,చిన్నారులను మొబైల్ ఫోన్లు,టీవీలు వంటి స్క్రీన్‌లకు దూరంగా ఉంచాలని సూచించారు. "నో స్క్రీన్ అవర్" విధానాన్ని పాటిస్తూ కుటుంబ సభ్యులతో ఆటలు,క్రీడలు,యోగా,శారీరక వ్యాయామాలు చేయించడం ద్వారా పిల్లల మానసిక,శారీరక అభివృద్ధి మెరుగవుతుందని తెలిపారు.అలాగే జంక్ ఫుడ్ దూరంగా ఉంచి ఇంట్లో తయారుచేసిన ఆహారం,పండ్లు, రోగ్యకరమైన స్నాక్స్ ఇవ్వాలని సూచించారు.ఉప్పు,పంచదార,నూనె వినియోగాన్ని తగ్గించాలని కూడా సీడీపీఓ పర్వత వెంకటలక్ష్మి సూచించారు.వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,బాలింతల ఆరోగ్య సంరక్షణపై కూడా అవగాహన కల్పించారు.అక్షయ తృతీయ సందర్భంగా, శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం,అన్నవరం పరిసరాల్లో




బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,బాలికల విద్య, ఆరోగ్యం,భవిష్యత్తుకు అవి పెద్ద అడ్డంకిగా మారతాయని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమాల్లో సెక్టార్ సూపర్వైజర్ బీవీ రజని,అంగన్వాడీ కార్యకర్తలు,తల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుంటే ప్రాణాలకే ముప్పు- ట్రాఫిక్ 1 సిఐ ఎన్ రమేష్


## కాకినాడలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన..





**కాకినాడ,ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు కాకినాడ పట్టణంలో ట్రాఫిక్-1 సిఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులతో కలిసి,హెల్మెట్ ధరించని వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.మెయిన్ రోడ్‌పై నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ఎన్ రమేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరుగుతుందని తెలిపారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ట్రిపుల్ రైడింగ్,బైక్ స్టంట్స్,మైనర్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు.అలాగే సెల్‌ఫోన్‌లో మాట్లాడుతు వాహనం నడపడం,అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.మాడిఫైడ్ సైలెన్సర్లు వాడడం వల్ల శబ్ద కాలుష్యం పెరగడమే కాకుండా వినికిడి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.వాహనాలపై ప్రభుత్వ ప్రమాణాల నంబర్ ప్లేట్లను మాత్రమే వినియోగించాలని సూచించారు.రెడ్ సిగ్నల్ సమయంలో స్టాప్ లైన్ వెనుకనే వాహనాలను నిలిపివేయాలని సూచించారు.కాకినాడలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నియమాలు ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలాన్లు జారీ అవుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుగ్గ మల్లేశ్వరి స్వామి దేవాలయంలో శివలింగానికి తాగిన సూర్యకిరణాలు



**మాచవరం ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్)** మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సూర్యకిరణాలు గర్భాలయంలోని శివలింగాన్ని దాకాయి ప్రతి సంవత్సరం చైత్రమాసంలో నాలుగైదు రోజులు పాటు నేరుగా సూర్యకిరణాలు శివలింగంపై పడతాయని ఇది ఈ దేవాలయంలోఒక అద్భుతం అని ఆలయ శాశ్వత ధర్మకర్తలు మండాది హరినాథ్ మరియు రామయ్య తెలిపారు. ఈ సూర్యకిరణాలు పడిన సమయంలో శివలింగం కాంతివంతంగా విరాజిల్లుతుందని ఇది చూసేందుకు భక్తులు కూడా తరలివస్తున్నారు అలాగే వేల సంవత్సరాల నాటి ఋషుల కాలంలో నిర్మించిన ఈ బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయానికి ఎంతో మహిమలు ఉన్నాయని ధర్మకర్తలు అన్నారు

# మాజీ ఉప సర్పంచ్ ఈస రాజుల శ్రీను మృతి పార్టీకి తీరంలోటి. కన్వీనర్ మద్దు ప్రసాద్

**మాచవరం ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం రేగులగడ్డ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మరియు గ్రామ వైసీపీ కన్వీనర్ ఈశ్వర్ రాజుల శ్రీనివాసరావు మృతి వైయస్సార్ పార్టీకి తీరంలోటరి వైసిపి మండల కన్వీనర్ మద్దూర్ ప్రసాద్ అన్నారు. అనారోగ్య



కారణాలతో మృతి చెందిన శ్రీనివాసరావు భౌతిక గాయాన్ని మద్దు ప్రసాద్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు పార్టీకి ఎన్నో సేవలు అందించారని పార్టీ పరంగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలవాల లక్ష్మీ స్వామి మాజీ ఎంపీటీసీ ముక్కంటి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 27వ తేదీ నుండి కొత్తపాలెంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు



**మాచవరం ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27వ తేదీ నుండి మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో యువ సిసి కొత్తపాలెం వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మహేష్ శనివారం తెలిపారు ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి ప్రైజు 50వేల 116 లు మరియు షీల్డ్ రెండో బహుమతి 20,000 116 లు షీల్డ్ మూడో బహుమతి 10016 ఫీల్డ్ అందజేయడం జరుగుతుందన్నారు పోటీల్లో పాల్గొనదలచిన వారు ఎంట్రీ ఫీజు 1999 చెల్లించాలన్నారు క్రికెట్ పోటీలు నిబంధన ప్రకారమే నిర్వహిస్తామన్నారు వివరాలకు6301497540 నెంబర్ కు ఫోన్ చేసి తమ జట్టు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు ఈనెల 26వ తేదీ ఆదివారం మ్యాచ్లకు సంబంధించిన డ్రా జరుగుతుందన్నారు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అంబేద్కర్ యూత్ నిర్వాహకులు కోరారు.

# ఈనెల 20వ తేదీన జగ్గంపేటలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు.... మెగా రక్తదాన శిబిరం... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 20వ తేదీన పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఏప్రిల్ 20వ తేదీ అందరికీ గుర్తుండిపోయే తేదీ అని ఈ రాష్ట్రానికి ఒక సమర్ధవంతమైన నాయకుడిని అందించిన రోజు అని ఆరోజున జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ఎ 500 మందితో మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేసి రక్తం 500 మందితో రక్తం అందించడం జరుగుతుందని అన్నారు. రక్తదానం చేసిన వారికి ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి ఒక సర్టిఫికెట్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నుండి ఐడి కార్డు అందించడం జరుగుతుందని అదేవిధంగా చంద్రబాబు 76వ పుట్టిన రోజు పురస్కరించుకుని ఎమ్మెల్యేలకు, అధికారులకు, టిడిపి ముఖ్య నాయకులకు 76 రకాల స్వీట్స్ తో స్వీట్ బాక్స్ లో అందించడం జరుగుతుందని ఆయన నిండు నూరేళ్లు మరెన్నో పుట్టినరోజులు జరుపుకుని మరెన్నో ఉన్నత పదవులు అనువహించాలని జ్యోతుల నెహ్రూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడప భరత్, ఎస్వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, నకిరేడ్డి సూర్యవతి, కేసిరెడ్డి శ్రీను, ఆడప తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాయి సాయి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి సోదరుడి కుమారుడు రాయి ప్రకాష్ చక్రవర్తి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించారు. జగ్గంపేట పద్మనాభ నగర్ లోని వారి స్వగృహంలో శనివారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని మృతుడు ప్రకాష్ చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, బోదిరెడ్ల సుబ్బారావు, బొట్టేటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కంచుపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చెన్నకేశవస్వామి వారి తిరుణాల సందర్భంగా

## ఎల్ .వి. ప్రసాద్ ఉచిత కంటి వైద్య శిబిరం






**త్రిపురాంతకం ఏప్రిల్ 18 అఖండ భూమి:** కంచుపాటి.కోటేశ్వరరావు త్రిపురాంతకం మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జి అయినటువంటి వారి ఆధ్వర్యంలో నేడు చెన్నకేశవ స్వామి వారి తిరుణాల సందర్భంగా మార్కాపురం బ్రాంచ్ ఎల్ .వి. ప్రసాద్ అదునాతన కంటి వైద్యులచే స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయం సమీపాన శనివారం 102 మంది కి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది పరీక్షలు నిర్వహించిన పలువురు రోగులకు శుక్కురాలు పరీక్షలు నిర్వహించేందుకు మార్కాపురం బ్రాంచ్ వైద్యశాల నందు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు అనంతరం ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న వారితోపాటు ఆలయానికి వచ్చిన భక్తులకు భారీగా భోజన కార్యక్రమం నిర్వహించి దాతృత్వం చాటుకున్నారు ఆయనతోపాటు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీగా హాజరయ్యారు మేడపి గ్రామంలో కంచుపాటి వారి కుటుంబానికి గ్రామంలో ఒక చరిత్ర మంచి గుర్తింపు ఉన్నదని ఆ కుటుంబానికి గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల వారిగా అభినందనల వెల్లు విరిశాయి.

# వేసవి తాపంలో ఉపాధి శ్రామికులకు అండగాఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

## సీత ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మజ్జిగ పంపిణీ





**ఏలేశ్వరం,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 18 ):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పనులు చేపడుతున్న ఉపాధి శ్రామికులకు మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని సీత ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.పెద్దనాపల్లి,యర్రవరం, రమణయ్యపేట,పేరవరం గ్రామాల్లో పనులు చేస్తున్న శ్రామికులకు మజ్జిగ అందజేయడం ద్వారా ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలిగించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పనిస్థలాలను పరిశీలించి శ్రామికులతో మాట్లాడారు.వేసవి కాలంలో పని చేస్తున్న వారు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.ముఖ్యంగా ఎండలో పని చేసే సమయంలో తలపై రక్షణ ఉండేలా చూసుకోవాలని,రోజుకు కనీసం ఐదు లీటర్ల వరకు మంచినీరు తీసుకోవాలని సూచించారు.దీంతో డీహైడ్రేషన్ సమస్యలు నివారించవచ్చని చెప్పారు.అలాగే వడగాల్పుల ప్రభావం తగ్గేందుకు చెవుల్లో దూది ఉపయోగించుకోవాలని సూచించారు.శ్రామికుల ఆరోగ్యం పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జికి పలువురు ఉపాధి శ్రామికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఏపీఓ,నాయకులు సుంకర సత్తిబాబు,యిజనగిరి శివ ప్రసాద్,బస్సా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు,కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పలుకూరు గ్రామం లో ఎస్ ఐ, సి ఐ ల రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు






**నంద్యాల జిల్లా బ్యూరో మధు బనగానపల్లె ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం లోని పలుకూరు గ్రామం లో శుక్రవారం బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ రెడ్డి మరియు నందివర్గం ఎస్ఐ భూపాలుడు పలుకూరు గ్రామ పరిధిలో గనులలో పనిచేసే ట్రాక్టర్ డ్రైవర్ల కి అలాగే గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంపై తెలియచేశారు .సి ఐ మంజునాథ రెడ్డి మాట్లాడుతూ. ట్రాక్టర్ డ్రైవర్లకి ట్రిప్పల్ డ్రైవర్లకు జెసిబి ఆపరేటర్లకి డ్రైవింగ్ లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలని అలాగే లేనివారు ఏ విధంగా డ్రైవింగ్ లైసెన్సు పొందవలెను తెలియజేయడమైనది. ఎస్ ఐ భూపాలుడు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనానికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు ఫిట్నెస్ సర్టిఫికేట్ అలాగే ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండలి మైనర్లకి వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే మైనర్లపై అలాగే వారి తల్లిదండ్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని ప్రజలకు తెలియజేయడం జరిగింది. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తి కచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపవలెను. వాహనాన్ని నడిపేటప్పుడు సీటు బెల్టు లేదా హెల్మెట్ ధరించడం వలన ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా ప్రాణాపాయం నుండి బయటపడతారో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. వీటితోపాటు ప్రజలకు సైబర్ నేరాలపై, దొంగతనాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అనే విషయంపై కూడా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లో బనగానపల్లె రూరల్ సీ ఐ మంజునాథ రెడ్డి మరియు నందివర్గం ఏస్ ఐ భూపాలుడు మరియు కానిస్టేబుల్స్, గ్రామ ప్రజల పాల్గొన్నారు

# భారీ వర్షంతో ఇల్లు పై చెట్టు పడింది

## తృటిలో తప్పిన ప్రమాదం



**జి.మాడుగుల,ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** మండలంలో శనివారం కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులతో పాలమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని బొద్దగొంది గ్రామంలో ఓ ఇల్లు పై చెట్టు కూలి పడింది. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. గ్రామానికి చెందిన కోట చెల్లమ్మ (భర్త: గంగరాజు) నివాసం పై భారీ గాలులకు చెట్టు విరిగి పడటంతో ఇంటి పై ఉన్న రేకులు పూర్తిగా దెబ్బతిన్నాయి. అయితే ఘటన సమయంలో ఎవరూ గాయపడకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు వెంటనే స్పందించి చెట్టును తొలగించేందుకు చర్యలు చేపట్టారు. అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి బాధిత కుటుంబానికి సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కడుపు నొప్పితో తీవ్ర ఆవేదన గడ్డి మందు సేవించి పాతమల్లంపేటకు చెందిన వ్యక్తి మృతి



ఎస్ఐ రామారావు

**గొలుగొండ ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పాతమల్లంపేట గ్రామానికి చెందిన దిగుమూర్తి మల్లేశ్వరరావు (40) కడుపు నొప్పిని తట్టుకోలేక తీవ్ర ఆవేదనలో శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో తన నివాసంలో గడ్డి మందు సేవించినట్లు ఎస్ఐ పి. రామారావు తెలిపారు. ఈ ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్ ద్వారా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మల్లేశ్వరరావు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రతిభ

ప్రిన్సిపల్ కే సుధా




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో ఇటీవల నిర్వహించిన వేడుకల్లో మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రతిభ కనబర్చారు. ఈ మేరకు ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఆధ్వర్యంలో శనివారం ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ పి. మంగమ్మ, ఆంగ్ల ఉపన్యాసకులు డాక్టర్ మేరీ పుష్ప, వృక్షాశాస్త్ర అధ్యాపకులు కుమారి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సాహించట ద్వారా మరిన్ని విజయాలు సాధించాలని భవిష్యత్ లో ఈ కళాశాల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు ఆకాక్షించారు.

**కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ ఆంధ్రా కార్యక్రమం.**

మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచంధ్ర కార్యక్రమం నిర్వహించారు వాటర్ పాజిటివ్ ఆంధ్రా అనే థీమ్ ఆధారంగా నిర్వహించిన సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మహాలక్ష్మీ మాట్లడుతూ నీరు మన జీవితానికి ఆధారం అని దాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే విధ్యార్థులు రోజువారీ జీవితంలో నీటి వృథాను తగ్గించాలని,పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

# ఏపీటిఎఫ్ సంఘం టీచర్స్ ధర్నా

ప్రభుత్వఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల సమస్యలను సత్వరమే పరిష్కారించాలి.

ఏపీటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు డిమాండ్.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** గత కొన్నేళ్లుగా ఆంధ్రప్రదేశ్ లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు సమస్యలు అపరిష్కృతంగా నే ఉన్నా రాష్ట్ర ప్రభుత్వంలో పాలకులు మారినా,ప్రభుత్వాలు మారినా ఉపాధ్యా, ఉద్యోగులు సమస్యలు మాత్రం పట్టించుకోలేదని తమ న్యాయమైన డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ ధర్నా లు చేపట్టినట్టు ఏపీటిఎఫ్ అల్లూరి జిల్లా టీచర్స్ సంఘ ఉపాధ్యక్షులు రెముల నాగేశ్వరావు అన్నారు. ఏపీటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పాడేరు జిల్లా కేంద్రంలో శనివారం ఏపీటిఎఫ్ సంఘ శ్రేణులు, కొయ్యూరు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. 2023 జూలై 1 వ తేదీ నుండి 12 వ పిఆర్సి అమల్లోకి రావాల్సి ఉన్నా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇంకా 11 పిఆర్ సి బకాయిలచే చెల్లించలేదని,12 వ పిఆర్సి కి చైర్మెన్ ను నియమించలేదని, రెండున్నర సంవత్సరాలు గడిచిపోయినా 4 డి ఏ లు వాయిదా లు మంజూరు చేయలేదని , పలువురికి గ్రాడ్యూట్, ప్రసిడెంట్ ఫండ్ చెల్లింపులు ఏడాదిగా పేరుకుపోయి ఉన్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం పట్ల ప్రభుత్వానికి తమ డిమాండిమాండ్ లు తక్షణమే పరిష్కరించాలంటూ ఈ ధర్నా నిర్వహించినట్టు ఏపీటిఎఫ్ సంఘం టీచర్స్ తెలియజేశారు. ఈ ధర్నా లో ఏపీటిఎఫ్ రాష్ట్ర నాయకులు బి. అచ్చిబాబు, జాన్ సుధాకర్ పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ వద్దు,ఇంటి ఆహారమే ముద్దు- ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

పెద్దనాపల్లిలో 8వ పోషణ పక్వాడ పక్షోత్సవం




**ఏలేశ్వరం,ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో "8 వ పోషణ పక్వాడ పక్షోత్సవం" కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆదేశాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి హాజరయ్యారు. గర్భవతులు బాలింతలు, మహిళలను ఉద్దేశించి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, అధికారులు మాట్లాడుతూ చిన్నారులకు 0-6 సం.లు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమని, 0-2సం.లలో 80 శాతం అభివృద్ధి జరుగుతుందని ఈ దశలో సరైన పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని,సెల్ ఫోన్లు,టీవీలకు దూరంగా ఉండేటట్లు చూడాలని,బొమ్మలు,ఆటపాటలతో ,కథలతో,తల్లిదండ్రులు,తాత అమ్మమ్మలు,కుటుంబీకులు పిల్లలతో కొంత సమయం గడపడం వలన జ్ఞానాత్మక, భావోద్వేగ,శారీరక అభివృద్ధి కలుగుతుందని,జంక్ ఫుడ్ తినడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను గురించి,చిరుధాన్యాలతో తయారైన సాంప్రదాయ పోషకాహారం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను గురించి అవగాహన కలిగించారు."జంక్ ఫుడ్ వద్దు- ఆరోగ్యం ముద్దు, ఫాస్ట్ ఫుడ్ తింటే -అనారోగ్యం ఫాస్ట్ ,చిరుధాన్యాల ఆహారం- సంపూర్ణ ఆరోగ్యం"అని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో సుంకర సత్యనారాయణ,శెట్టి జగవేణి,మళ్ల పార్వతయ్య, బుద్ధ చంటిబాబు, బుద్ధ సన్యాసిబాబు,గొల్లపల్లి కృష్ణ,కర్రి చంద్రరావు,భీసెట్టి పసయ్య,అప్పికొండ తాతాజీ, రాపేటి రమణమ్మ,సూపర్వైజర్లు,చక్రవేణి ఐసిడిఎస్ టీచర్లు,హెల్పర్లు,పలువురు గర్భిణీలు, బాలింతలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నందుకు, నిడదవోలులో నిరసన ర్యాలీ






**తూర్పుగోదావరి జిల్లా: ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకున్నందుకు నిరసనగా నిడదవోలులో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నిర్వహించిన నిరసన ర్యాలీలో మరియు నిడదవోలు పట్టణం,సుబ్బరాజు పేటలో జరిగిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర" కార్యక్రమం లో పాల్గోన్న ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ ఐ మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ బూరుగుపల్లి శేషారావు గారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు,నాయకులు,కార్యకర్తలు,ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# ఏలేశ్వరం గురుకులంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

జల ధార-జల హారతి"పై ర్యాలీ

పాల్గొన్న నగర పంచాయతీ కమిషనర్,ప్రిన్సిపాల్ శారద






**ఏలేశ్వరం ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా "జల ధారా-జల హారతి" అనే అంశాన్ని ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్,కళాశాల ప్రిన్సిపాల్ శారద సిబ్బందితో కలిసి చేపట్టిన ఈ కార్యక్రమంలో పాఠశాల,కళాశాల,విద్యార్థినీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. నీటి సంరక్షణ మరియు పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించారు. సేవ్ వాటర్ సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేపట్టారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# నందికొట్కూరు టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించి క్రైమ్ రివ్యూ నిర్వహించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షో రాణ్,ఐ.పీ.ఎస్...!!

పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు....!!

నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడవద్దు....!!

మహిళల హక్కులు,చట్టపరమైన రక్షణ,సాధికారిత కొరకు ప్రభుత్వం తీసుకునే చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి....!!

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్,ఐ.పీ.ఎస్




**నందికొట్కూరు ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని నందికొట్కూరు టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పి సునీల్ షోరాణ్,ఐ.పీ.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం సి.సి.టి.ఎన్.ఎస్ గురించి,పనితీరు,కేసుల దర్యాప్తు,పరిష్కారంలో వాటి పాత్ర పై మొదలగు వాటిపై సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం నందికొట్కూరు టౌన్ మరియు రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో గల పెండింగ్ కేసులపై క్షుణ్ణంగా రివ్యూ నిర్వహించడం జరిగింది. కేసుల పెండింగ్ గల కారణాలపై ఆరా తీశారు. ప్రస్తుతం ఉన్న పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు అనగా దర్యాప్తు,ముద్దాయిల అరెస్టు,ఎన్.బి.డబ్ల్యు (నాన్ బెయిలబుల్ వారెంట్) లను ఎగ్జిక్యూట్ చేయడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. నేరం చేసిన వారికి శిక్ష పడేలా దర్యాప్తు నిర్వహించి పోలీస్ శాఖపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలి. సైబర్ క్రైమ్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి. మహిళల హక్కులు,చట్టపరమైన రక్షణ,మహిళా సాధికారిత మొదలగు అంశాలపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రభుత్వం తీసుకునే చర్యలను ప్రజలకు వివరించాలి. మీ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో ప్రజల ఐక్యత కొరకు గ్రామసభలు నిర్వహించి ఎలాంటి గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ నందికొట్కూరు రూరల్ సర్కిల్ మరియు టౌన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ లో ప్రతిపక్షాల గెలుపు దేశం లో ప్రజా స్వామ్యానికి మలుపు



**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** పార్లమెంట్ లో వీగిన 131 వ రాజ్యాంగ సవరణ తీర్మానం, నిన్నటి రోజున భారత పార్లమెంట్ లో జరిగిన సంఘటన బీజేపీ కుట్ర పూరిత ఆలోచనలకు, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనలకు చెంప పెట్టు గా భావించ వచ్చు, బీజేపీ ప్రభుత్వం మహిళా బిల్ పేరు తో 131 వ రాజ్యాంగ సవరణ ద్వారా డీ లిమిటేషన్ బిల్ ను ఆమోదింప జేయాలనే కుట్ర పూరిత ఆలోచనను పార్లమెంలో ప్రతి పక్ష పార్టీ లు కలిసి కట్టుగా వ్యతి రేకిచడం సంతోషించాల్సిన విషయం, ఈ సంఘటన దేశంలో రాబోవు రోజులలో జరిగే అధికార మార్పిడిని సూచిస్తూ ఉంది, 2011 జనాభా లెక్కల ప్రకారం జరిగే డీ లిమిటేషన్ వలన గాని లేక ప్రస్తుతం ఉన్న సంఖ్య పై 50% పెంపు ద్వారా గాని జరిగే ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్ట పోవటం మే కాకుండా బీజేపీ పాలిత రాష్ట్రాలకు మేలు జరగటం ద్వారా వారి పాలనను సుస్థిరం చేయాలనే ఆలోచనతో బీజేపీ ఈ ఎత్తు గడ వేసింది, ఈ విధానం ద్వారాదక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా కూడా నష్ట అవకాశాలు వున్నాయి కాంగ్రెస్ తమ మిత్ర పక్షాలు అయిన ఇండియా కూటమి సభ్యులతో కలసి ఈ బిల్లును వ్యతిరేకించడం ఓటింగ్ కోరటం బీజేపీ అవసరమైన 2/3 వంతు మెజారిటీ సాధించ లేక పోవడం చూస్తూ ఉంటే త్వరలోనే బీజేపీ కభంద హస్తలా నుండి దేశం విముక్తి పొందే అవకాశం వుంది ఇక రాష్ట్ర పార్టీల విషయానికి వస్తే డీ లిమిటెషన్ ద్వారా రాష్ట్రానికి రాజకీయంగా, ఆర్థికంగా నష్టం జరుగుతుంది అని తెలిసిన రాష్ట్రంలోని టీడీపీ, జన సేన, వైసీపీ పార్టీలు బిల్ ను వ్యతిరేకించ కుండా అనుకూలంగా వ్యవహరిచడం ద్వారా ఆయా పార్టీలు రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నట్టుగా గుర్తించ వచ్చు, రాష్ట్రానికి, ప్రజలకు నష్టం జరుగుతున్నా తమ రాజకీయ స్వలాభాలకోసం ప్రకులాడుతున్న ఈ పార్టీలను ప్రజలు రాబోవు రోజులలో ఇంటికి పంపాలని సూచిస్తూ, 2023 లో అమోదీనంపబడిన మహిళా బిల్లు 33% రిజర్వేషన్ బిల్లును బీజేపీ వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ, గాషి, ర్ లు అధికంగా మద్దతుగా ఉన్న వైసీపీ కూడా ఈ బిల్ కి మద్దతుగా వ్యవహారిచడం బాధాకరం ఇకనైనా ఆయా వర్గాలు వైసీపీ ని వీడి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం శ్రమిస్తున్నా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా పార్టీలోకి రావాలని కోరుతూ,పార్లమెంట్ లో ప్రతిపక్షాల ఐక్యత రాబోవు రోజులలో కూడా ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ, బాలేపల్లి మురళీధర్, అర్బన్ జిల్లా అధ్యక్షులు, రాజమండ్రి కాంగ్రెస్ కమిటీ.

# నారీ కాదు మోడీ గారడీ

మహిళల పై చిత్తశుద్ధి ఉండింటే

ఒక్క మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టవచ్చు కదా?

ఎన్ని రాజకీయ డ్రామాలు ఆడినా

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఇంటికి వెళ్లడం ఖాయం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

తాటిపాక మధు



**రాజమండ్రి, ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నారీ- సారి అనే పేరుతో అలాగే మహిళలను పార్లమెంట్ లోకి అడుగు పెట్టకుండా ఇండియా కూటమి అడ్డుకుందని బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని నారీ పై ప్రేమ కాదని ఇది మోదీ డ్రామా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు నిజంగా మోదీ కి మహిళల పట్ల గౌరవం చిత్తశుద్ధి ఉంటే ఒక్క మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టవచ్చు కదా అలా కాకుండా పునర్విభజన బిల్లు తో ముడిపెట్టడం మంచిది కాదని అన్నారు వచ్చే ఎన్నికల్లో నెగ్గడం కోసం ఈ రాజకీయ డ్రామాలు అని మధు అన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే ఆమోదం పొందిందని, ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్‌కి లింకు చేయాలన్న కుట్ర ఓడిపోయిందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడానికి బిజెపి డీలిమిటేషన్ బిల్లుకు లింకు పెట్టిందని, దీనివల్ల మహిళలకు అన్యాయం జరుగుతుందని, ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి బలహీనవర్గాల మహిళలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని వివరించారు. రాజ్యాంగ సవరణకు ప్రతిపక్షాల సహకారం అవసరమని తెలిసినా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా డీలిమిటేషన్ తీసుకొచ్చిందని, తద్వారా ఆంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాలు నష్టపోతాయని మధు అన్నారు ఈ కుట్ర తెలిసిన టిడిపి, వైసిపిలు బిల్లుకు ఆమోద తెలిపాయని వివరించారు. ఒకవైపు జనాభా లెక్కలు జరుగుతున్నా 2011 లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం అంటే పెరిగిన జనాభాకు అనుగుణంగా ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు పెరగవని పేర్కొన్నారు. రాష్ట్రానికి సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఈ బిల్లు తెచ్చారని తెలిపారు. ఆ పేరుతో మహిళా రిజర్వేషన్లను అమలు చేయకుండా వాయిదా వేయడానికి బిజెపి కుట్ర పన్నిందని, అది నేడు ఓడిపోయిందని తెలిపారు. ఓడిపోతామని తెలిసి కూడా ప్రవేశపెట్టిన బిల్లు. జరగబోయే ఎలెక్షన్లను దృష్టిలో పెట్టుకుని మహిళా ఓటర్లకు గాలం వేసేందుకు చేసిన రాజకీయ ఎత్తుగడ అని ఈబిల్లు ఓడనా గెలిచినా కొంత మంది మహిళల ఓట్లు తమకు పడతాయనే దుర్మార్గపు ఆలోచన అని మధు అన్నారు ఎల్లకాలం ప్రజలను మోసం చేయలేరని వచ్చే ఎన్నికల్లో బిజెపి నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని మధు తెలిపారు

# నిరుద్యోగ రహిత రాజమహేంద్రవరం సాధనే లక్ష్యం

ప్రతి రెండునెలలకోసారి జాబ్ మేళా ..

ఏడాదికొకసారి మెగా జాబ్ మేళా

మార్గాని భరత్ రామ్ జాబ్ సెంటర్ నిరంతర ప్రక్రియ ఇది


వెబ్ సైట్ కూడా పెడుతున్నాం .. అందులో నమోదు కావచ్చు

ఆయా కంపెనీల నుంచి ట్రైనర్స్ కూడా రప్పించి శిక్షణ ఇప్పిస్తాం

వచ్చే మూడేళ్ళలో 15వేలనుంచి 20వేల ఉద్యోగాల కల్పన లక్ష్యం

జాబ్ మేళా సందర్భంగా మాజీ ఎంపీ భరత్ వెల్లడి







**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** నిరుద్యోగ రహిత రాజమహేంద్రవరం సాధించాలన్న లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని వైఎస్సార్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియగా ఆయన పేర్కొన్నారు. ప్రతిరెండు నెలలకొకసారి జాబ్ మేళా, ఏడాది కొకసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు శనివారం స్థానిక వి.ఎల్.పురం మార్గాని ఎస్టేట్స్ ,లో జాబ్ మేళా నిర్వహించారు. ఈసందర్బంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ నిరుద్యోగరహిత రాజమహేంద్రవరం లక్ష్యంగా ,రాజమహేంద్రవరం పార్లమెంట్ నిరుద్యోగ యువతకోసం జనవరి నెలలో సుమారు 75 కంపెనీలతో మంజీరా కన్వెన్షన్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతం అయిందని గుర్తుచేసారు. ఈ జాబ్ మేళాలు నిరంతరం జరిగే ప్రక్రియ గా ఆరోజునే ప్రకటించామన్నారు. అందుకు అనుగుణంగానే పనిచేస్తున్నామని తెలిపారు. అందుకే ఇది మార్గాని భరత్ రామ్ జాబ్ సెంటర్ గా నడుస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మార్గాని భరత్ పేరుతొ ఒక వెబ్ సైట్ కూడా ప్రారంభిస్తున్నామని భరత్ తెలిపారు. ఇందులో నిరుద్యోగ యువత, విద్యార్థులు తమ విద్యార్హతలను బట్టి ఈ వెబ్ సైట్ లో నమోదు కావచ్చని ఆయన సూచించారు. ప్రతిరెండు నెలలకొకసారి జరిగే జాబ్ మేళాకు ఇది దోహద పడుతుందని ఆయన తెలిపారు. అలాగే ఏ ఐ, మాన్యుఫాక్చరింగ్, బీపీఓ, బ్యాంకింగ్, ఫార్మా, ఈ-కామర్స్ లాంటి కంపెనీల నుంచి ట్రైనర్స్ కూడా రప్పించి నిరుద్యోగులకు ఓరియెంటేషన్ శిక్షణ కూడా అందించేలా చూస్తామని ఆయన ప్రకటించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని వచ్చే మూడేళ్ళలో కనీసం 15వేల నుంచి 20వేల మందికి రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యమని మాజీ ఎంపీ భరత్ చెప్పారు. గత జనవరిలో జరిగిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన యువతి ఇప్పుడు సదరు కంపెనీ నుంచి ఇంటర్యూలు నిర్వహించడానికి ఇంఛార్జిగా రావడం ఆనందంగా ఉందన్నారు. ఎంతమందికి వీలయితే అంతమందికి ఉపాధి కల్పించడానికి కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈసందర్భంగా హెచ్ ఆర్ కో డాట్ కంపెనీ హెచ్ ఆర్ సుష్మిత మాట్లాడుతూ గతంలో మార్గాని భరత్ రామ్ నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగం పొంది, ఇప్పుడు ఆయన నిర్వహించే జాబ్ మేళాకు నేను పనిచేసే కంపెనీ నుంచి ఇంటర్యూ నిర్వహించడానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాగా ఈ జాబ్ మేళాలో సుమారు 500మందికి మాజీ ఎంపీ మార్గాని భరత్, మార్గాని నాగేశ్వరరావు తో పాటు ముఖ్య అతిధులు మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, డా గూడూరి శ్రీనివాసరావు, డిసిసిబి మాజీ అధ్యక్షుడు ఆకుల వీర్రాజు చేతులమీదుగా అపాయింట్ మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు.



# ప్రత్తిపాటిని సత్కరించిన మండల అధ్యక్షులు

**చిలకలూరిపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ కలిగిన గొప్ప నాయకుడని చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అన్నా, తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసేవారన్నా ప్రత్తిపాటికి అత్యంత ఇష్టమని వారు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్తిపాటి పుల్లారావు పార్టీకి చేసిన సేవలను గుర్తించి రీజనల్ కో ఆర్డినేటర్ పదవిని కట్టబెట్టడం హర్షించదగ్గ విషయమని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారంతా శనివారం ప్రత్తిపాటి పుల్లారావును చిలకలూరిపేటలోని ఆయన నివాసంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పుష్ప గుచ్ఛాన్ని అందించి, దుశ్శాలువతో సత్కరించి, ఘన సన్మానం చేశారు. ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో పనిచేయడం తమకు గర్వకారణంగా ఉందని వారు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, యడ్లపాడు మండల అధ్యక్షులు కామినేని సాయి బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 19- 04 - 2026

# ఐదేళ్ల అధికారాన్ని వైసీపీ భూకబ్జాలు, దోపిడీలకే వినియోగించింది : ప్రత్తిపాటి

యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామ పరిధిలో దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూముల్ని వైసీపీనేతలు అక్రమించారని ప్రత్తిపాటికి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

కబ్జాకు గురైన భూమిని పరిశీలించి, రీసర్వే చేసి అక్రమార్కుల చెర నుంచి విడిపించాలని స్థానిక తహసీల్దార్ కు ప్రత్తిపాటి ఆదేశం

ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంచేసిన ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** ఐదేళ్ల అధికారంలో ప్రభుత్వ భూములు, ఆస్తుల్ని వైసీపీ నేతలు తమ సొంతఆస్తుల్లా భావించారని, దొరికినవాటిని దొరికినట్టు ఆక్రమించడం, అమ్మేయడం, తాకట్టు పెట్టడం వంటివి చేశారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా వంకాయలపాడు గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చిన వైసీపీనేతల భూ కబ్జా వ్యవహారంపై ఆయన స్పందించారు. అక్రమార్కుల చెర నుంచి ప్రభుత్వ భూమిని విడిపించండి.. తహసీల్దార్ కు ప్రత్తిపాటి ఆదేశం వైసీపీ ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించి ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని యడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామానికి చెందిన మల్లెల శంకర్, రాజా అహ్మద్ తో పాటు మరికొందరు మాజీమంత్రి ప్రత్తిపాటికి ఫిర్యాదు చేశారు. వంకాయలపాడు పంచాయతీ బోయపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ -18, ఎల్.పీ నెం-2379లోని 52 సెంట్ల ప్రభుత్వ భూమిని వైసీపీనేత, మాజీ ఎంపీపీ బింజు బుల్లెయ్య అప్పటి ప్రభుత్వ పెద్దల అండతో కబ్జా చేశాడని, వారు ప్రత్తిపాటికి తెలియచేశారు. అదే విధంగా సర్వే నెంబర్ 482 డీ/5 లో 2.02 సెంట్ల డొంక పోరంబోకుతో పాటు మొత్తం 3 ఎకరాల 06 సెంట్ల ప్రభుత్వ భూమి, సర్వే నెంబర్ 233లో 15.08 సెంట్ల చుక్కల భూమిని, 33 సెంట్ల ఇతరుల భూమితో మొత్తం 19.87 ఎకరాలను వైసీపీనేతలే ఆక్రమించారని ప్రత్తిపాటికి తెలిపారు. వారు చెప్పింది విని, వారి వినతులు పరిశీలించిన ఎమ్మెల్యే, వెంటనే యడ్లపాడు తహసీల్దార్ తో ఫోన్లో మాట్లాడారు. క్షేత్రస్థాయికి వెళ్లి రికార్డుల ఆధారంగా భూముల్ని పరిశీలించి, రీసర్వే చేసి అక్రమార్కుల చెరనుంచి ప్రభుత్వ భూముల్ని విడిపించాలని ఎమ్మెల్యే సూచించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.

**సంక్షేమ పథకాల అమల్లో చంద్రబాబుకు అపార అనుభవం**

సంక్షేమం అమల్లో ప్రభుత్వం అర్హులకు ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని, ప్రజలకు అవసరమైన పథకాలు అందించడంలో చంద్రబాబుకు అపార అనుభవం ఉందని ప్రత్తిపాటి తెలిపారు. తమకు పింఛన్లు రావడం లేదని పలువురు అర్జీలు అందించిన సందర్భంలో ప్రత్తిపాటి పై విధంగా స్పందించారు. ప్రస్తుతం మొదలైన జనగణనతో అర్హులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సిబ్బంది తమ ఇళ్లకు వచ్చి, అన్ని ప్రభుత్వ పథకాలు, సేవలపై పూర్తి సమాచారం సేకరిస్తారని, వారికి వాస్తవాలు తెలియచేస్తే, ప్రభుత్వం వెంటనే న్యాయం చేస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నేతలు మద్దూరి వీరారెడ్డి, మద్దిబోయిన శివ, అధికారులు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లి ఎస్సై అనిల్ కుమార్ (విఆర్ కు)



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న టి అనిల్ కుమార్ బాపట్ల డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ కు వి ఆర్ కు వెళ్లారు ఎస్సై అనిల్ కుమార్ పిట్టలవాని పాలెం మండలం లోని చందోలు పోలీస్ స్టేషన్లో గతంలో విధులు నిర్వహిస్తూ ఒక పాత్రికేయుడు పై అక్రమ కేసు బనాయించారు చందోలు పోలీస్ స్టేషన్లో సివిల్ కేసులు సెటిల్మెంట్ చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి ఎస్సై అనిల్ కుమార్ విఆర్ కు వెళ్లడంతో పిట్టలవాని పాలెం చెరుకుపల్లి మండలంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు చేతిలో అధికారం ఉందని అహంకారంతో విర్రవీగితే ఇలాగే ఉంటుంది మరి

# చిన్నారులకు మంచి ఆహారపు అలవాట్లు : సిడిపిఓ అనసూయ





**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి : సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి ,ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** చిన్నతనం నుండి పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు నేర్పించడం తల్లిదండ్రుల ప్రతి ఒక్కరు బాధ్యతని సిడిపిఓ అనసూయ అన్నారు. శనివారం కావూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు, తల్లిదండ్రులకు చిన్నారుల ఆహారపు అలవాట్లు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ప్యాకెట్ పదార్థాలకు, ఫాస్ట్ ఫుడ్ కు పిల్లలను దూరంగా ఉంచాలని వాటి వలన పలు ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని ఆమె వివరించారు. పౌష్టికాహారమైన ఉడకబెట్టిన, వేపిన , పాలతో చేసిన పదార్థాలను అందించడం ద్వారా ఆరోగ్యపరంగా, ఆలోచనపరంగా పిల్లలు చిన్నప్పటినుండే దృఢంగా ఉంటారని ఆమె తెలిపారు. అదేవిధంగా ఆడపిల్లలకు బాల్య వివాహాలు చేయటం చట్టం నేరమని, అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు అందించే పోషక ఆహార పదార్థాలను చేసుకోవాలని సిడిపిఓ సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సుబ్బమ్మ, ఏఎన్ఎంలు ఉష , జ్యోతి ఆశా వర్కర్లు తిరుపతమ్మ, కుమారి, సుజాత అంగన్వాడి కార్యకర్తలు శిరీష, దానమ్మ, వెంకటేశ్వరమ్మ ,చైతన్య, చిన్నారులు, వారి తల్లిదండ్రులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జగపతినగరం పంచాయతీలో న్యాయ అవగాహన సదస్సు

అవగాహన కల్పించిన జడ్జి ఎల్ గోపినాథ్,ఎస్సై జి సతీష్ దకుమార్



**కిర్లంపూడి, ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జడ్జి ఎల్ గోపినాథ్,కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలకు వివిధ న్యాయ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.సదస్సులో జడ్జి ఎల్ గోపినాథ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులు,బాధ్యతలు తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.కుటుంబ వివాదాలు,భూవివాదాలు, మహిళలపై హింస సైబర్ నేరాలు వంటి అంశాలలో చట్టపరమైన మార్గాలు ఏవో వివరించారు.ముఖ్యంగా ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్ మాట్లాడుతూ పోలీసుల సేవలు ప్రజల రక్షణకోసమేనని,ఎటువంటి సమస్య వచ్చినా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచిత లింకులు,కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న హెల్ప్లైన్ నంబర్లు,షీ టీమ్స్ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు వివిధ చట్టాలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరణ ఇచ్చారు.భూమి రిజిస్ట్రేషన్,వారసత్వ హక్కులు, వివాహ చట్టాలు,గృహ హింస నిరోధక చట్టం వంటి అంశాలపై సందేహాలను నివృత్తి చేశారు.స్థానిక నాయకులు మాట్లాడుతూ గ్రామస్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.ఇలాంటి సదస్సులు గ్రామ స్థాయిలో మరింతగా నిర్వహించాలని కోరారు.ఈ సదస్సులో ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ,తాజా మాజీ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,నాయకులు చదరం చంటిబాబు,తూము కుమార్,ప్రతిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు,కార్యదర్శి ఎం మధుబాబు,ఏపీఎం వేదకుమారి సిడిపిఓ మిరియాల పూర్ణిమ, న్యాయవ్యాదులు ఆడారి సుగుణ, అవసరాల దేవి,శివ కుమార్,అశోక్, రవికుమార్,శివప్రసాద్, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీపీ మణికుమారి చర్యలు

కంతారం పంచాయతీలో కొత్త బోర్ బావుల పనులకు శంకుస్థాపన



**గొలుగొండ ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని గిరిజన ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎంపీపీ గజ్జలపు మణికుమారి కీలక చర్యలు చేపట్టారు. కంతారం పంచాయతీ పరిధిలోని సుద్దలపాలెం, నల్లంకి గ్రామాల్లో ఎంపీపీ నిధులతో మంజూరైన నూతన త్రాగునీటి బోర్ బావుల ఏర్పాటుకు ఆమె శుక్రవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మణికుమారి మాట్లాడుతూ, వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల భాగంగా ఈ బోర్లను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో త్రాగునీరు, సాగునీటి వంటి ప్రాథమిక అవసరాల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిడిజన రాజేశ్వరి, మాజీ ఉప సర్పంచ్ సెగ్గె మల్లేష్, వార్డు మెంబర్ తుర్రే మల్లేశ్వరావు, పార్టీ ప్రెసిడెంట్ పాంగి కళ్యాణం పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు. తమ గ్రామాల్లో నీటి సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఎంపీపీ మణికుమారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కులగణన విషయంలో కురుమలకు జరిగిన అన్యాయంపై బోడగుండుకు మోకాలుకు ముడిపెట్టి ప్రొఫెసర్ కంచె అయిలయ్యగారిని విమర్శించే సన్నాసుల్లారా

**ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో స్వయంగా కులగణన చేపట్టింది ప్రభుత్వమే. ప్రొఫెసర్ కంచె అయిలయ్య కాదు. ప్లానింగ్ కమిషన్ ఓ స్వచ్చంద సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చి, సర్వే చేయించింది. ప్రొఫెసర్.. ప్రభుత్వంలో లేరు, ప్రభుత్వం నడిపే కాంగ్రెస్ పార్టీలోనూ లేరు. సర్వే జరిపిన స్వచ్చంద సంస్థకు యజమానీ కాదు. కురుమ సంఘంలోనూ క్రియాశీలకంగా లేరు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సారథ్యంలోని కమిషన్‌కు సూచనలు ఇచ్చే ఓ సభ్యుడు మాత్రమే. అటువంటప్పుడు కురుమల జనాభా తక్కువ నమోదు కావడంలో ప్రొఫెసర్ కంచె అయిలయ్యగారికి సంబంధం ఏందో ఆ సన్నాసులే చెప్పాలె. కురుమ సంఘం మాది అని జబ్బలు చరుచుకునే పెద్దలు, మేమే రాజులం మేమే మంత్రులం అని ఫోజులు కొట్టే గద్దలు ఏ నాడైనా కురుమల జనాభా గురించి పట్టించుకున్నారా? వారి బతుకు గురించి పట్టించుకున్నారా? విద్యా వైద్యం గురించి ఆలోచించారా? జీవాలను ఎత్తుకెళ్లి అక్రమంగా కచ్చీరు దగ్గర కట్టేస్తే ఒక్కడంటే ఒక్కడు ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారా? ప్రభుత్వం చేస్తున్న కులగణన పట్ల ఒక్కరోజైనా సంఘం తరఫున వర్క్‌షాప్ నిర్వహించారా? అధికారులకు సమాచారం ఎలా ఇవ్వాలనేదానిపై అవగాహన కల్పించారా? మహబూబ్ నగర్ నుంచి కురుమలు సంఘంలో సభ్యత్వం కోసం, హాస్టల్లో అడ్మిషన్ కోసం వస్తే, మీరు మాదాసి కురువలు, మాదారి కురువలు అని వారిని అంటరాని వారిని చేసి వెళ్లగొట్టింది మీరు కాదా? అందుకే కులగణన అధికారులకు వారు మేము ఎస్సీలము అని చెప్పుకున్నారు. అందువల్లే కదా ఈరోజు కుల జనాభా తక్కువ చూపిస్తుంది. దీనికి కారణం కులసోయి లేని ఈ సన్నాసులే కాదా? వాస్తవానికి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధిక జనాభా కురుమలే. ఆ తర్వాతే ముదిరాజులు. కానీ కురుమ సంఘం దద్దమ్మల చేతగాని నిర్వాకం వల్లే ఈరోజు కురుమల జనాభా ముదిరాజుల కన్నా తక్కువ చూపిస్తుంది నిజం కాదా? గ్రామాల్లో జీవాలు గడ్డి మేయనీయకుండా ఆధిపత్య వర్గాలు అడ్డుపడితే, ఇవాళ ఆయిలయ్య గారి మీద అడ్డం పొడుగు మాట్లాడేటోడు ఒక్కడు కూడా హైదరాబాద్ గడప దాటలే. ఆఖరికి అక్కడ ఉన్న గొల్లలే కురుమలకు సపోర్టుగా నిలిచారు. అందుకే వారు మేము గొల్ల కురుమలం అని నమోదు చేయించుకున్నారు. ఈ పరిస్థితికి ఎవడు కారణం? కురుమలు పొద్దంతా జీవాల వెంట పోతరు. ఎనకట చెరువుల్లో నల్ల తుమ్మలు ఉండె, జీవాల మేత కోసం ప్రత్యేకంగా బంచరాయి భూములు ఉండె. కొండలు గుట్టలు ఉండె. జీవాలను మేపుకునే వెసులుబాటు ఉండె. ఇప్పుడు అవన్నీ పోయినయ్. పచ్చగడ్డీ వెతుక్కుంటూ నెలలకొద్దీ మన్యం పోతరు. తద్వారా కుల జనాభా లెక్కల్లో వారి పేర్లు నమోదు చేయించుకోలేకపోయారు. జీవాలు మేసే బంచరాయి భూములు మాయం చేస్తున్నా కురుమ సంఘం పెద్దలు ఇదేంటని అడగలేదు. కొండలు, గుట్టలు కొట్టేస్తున్నా నోరు విప్పలేదు. కురుమలు వలస జీవులుగా మారినా మాట్లాడలేదు. జీవాల గురించి పట్టించుకోని, వాటి కాపరుల జీవితాల గురించి ఏనాడూ పట్టించుకోని ఈ సన్నాసుల వల్లే కదా ఇవాళ కురుమల జనాభా తక్కువ చూపిస్తున్నది. కురుమ సంఘంలో పెద్దలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్ అయ్యే గద్దలు కులగణను ఎందుకు పట్టించుకోలేదు. ఈ గద్దలే మొన్నటి వరకు గులాబీ పార్టీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ. అప్పుడైనా, ఇప్పుడైనా ప్రభుత్వంతో అంటకాగుతుంది ఆ సన్నాసులే. మరి కులం జనాభా తక్కువ చూపిస్తుంటే ఎవని గడీల గడ్డి పీకుతున్నరు? జీవాల పెంపకం కోసం కేటాయించిన భూములు అన్యాక్రాంతం అవుతుంటే నోట్లో గడ్డ పెట్టుకున్నారా? ఆఖరికి విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయించిన ఆత్మగౌరవ భవనాలను కూడా ఆంధ్రోళ్లకు అమ్ముకోజూసి కులానికి ద్రోహం చేస్తున్నది ఈ సన్నాసులే కాదా? ఆయిలయ్య గారి మీద కోమటోళ్లు కొట్లాటకొస్తే తిన్నదరగని పంచాయతీ అంటాడు ఒకడు. ఆరోజు దళితులు కంచె కట్టి కాపాడుకున్నారు. ఆయిలయ్య గారి గొప్పతనం అమెరికా సెనేట్ కు తెలిసినంత కూడా చదువురాని ఈ ఎగ్గెలకు, పెగ్గెలకు తెల్వకపాయె!

# జాతీయ ఆహార నూనె గింజల పథకంలో భాగంగా రాయితీపై వేరుశనగ విత్తనాలు



**జి.మాడుగుల, ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం వంజరి పంచాయితీ కిముడుపల్లి గ్రామంలో అధిక దిగుబడినిచ్చే వశిష్ట వేరుశనగ విత్తనాలు జాతీయ ఆహార నూనె గింజల పథకం లో అందించారు. దీనిలో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు బి. ప్రభాకర్ పథకం వివరాలు మరియు చేపట్టాల్సిన పనులు మరియు జాగ్రత్తలు వివరించారు. దీనిలో భాగంగా ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్ కుమార్ పూత దశలోజిప్సం ఎరువు వాడే విధానం మరియు దాని ప్రాముఖ్యత వేరుశనగ పంటలో అధిక నూనె , గింజ అభివృద్ధికి ఉపయోగపడతాదని వివరించడం జరిగింది. దీనిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఎల్అర్బి పాత్రుడు అందరూ కూడా ఈ విత్తనాల్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ శాఖ మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఇందులో భాగంగా కీముడుపల్లి గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి సూర్య కళ భర్త కృష్ణారెడ్డి మృతి



**మాచవరం ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుత వైసిపి నాయకులు మాచవరం మండలం మాజీ జెడ్పిటిసి సూర్య కళ భర్త కృష్ణారెడ్డి అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారని బంధువులు తెలిపారు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు ఆదివారం స్వగ్రామం మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు ఈ కార్యక్రమానికి పలువురు వైసిపి నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరవుతారు అన్నారు

# ఏప్రిల్ 23 నుండి 25 వరకు జరిగే రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలి



**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 18. (అఖండభూమి న్యూస్):** ఏప్రిల్ 23 నుండి 25 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభల జయప్రదం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి కోరారు. శనివారం నాడు రాష్ట్ర మహాసభల సందర్భంగా ముద్రించిన కరపత్రాలను ఆయన నాయకతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రభుత్వం అమెరికాతో చేస్తున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవర్ణ బిల్లు, బహుళ జాతి కంపెనీల విధానాలను దిగుమతి చేసుకునే విత్తన సవరణ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. మోడీ ప్రభుత్వం భారతదేశ సార్వభౌమత్వాన్ని, స్వావలంబనను అమెరికాకు అప్పగించడం అత్యంత దుర్మార్గమైన చర్యంగా అభివర్ణించారు. 2021 డిసెంబర్ 9 నుండి దేశ రాజధాని సరిహద్దులలో రైతాంగ చారిత్రాత్మక పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా చేసిన అన్ని అంశాలపై పోరాటాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అన్ని పంటలకు సీ2ం50% ఎంఎస్పి చట్టాన్ని అమలు చేయడంపై మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తూ వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తుందని చెప్పారు. జిఎస్టి వసుళ్లలో రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగం పై పెనుబారాలను మోపే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలలో కులం కుశంగా, సమగ్రంగా చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని వివరించారు. భూ నిర్వాహస్తులకు, పోడు భూముల రైతుల పట్టాల సాధన కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి, విజయాలు సాధించామని గుర్తు చేశారు. మూడో మహాసభల సందర్భంగా ఏప్రిల్ 20, 21 తేదీలలో అన్ని గ్రామ, మండల కేంద్రాలలో ద్విచక్ర వాహన ర్యాలీలు, మహాసభల ప్రారంభ సూచికగా రైతు సంఘం జండాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో జరిగే మూడు రోజుల మహాసభలకు అఖిలభారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు అశోక్ దావలె, ప్రధాన కార్యదర్శి విజ్జ్ కృష్ణ తో పాటు జాతీయ, రాష్ట్ర రైతు ఉద్యమ నాయకులు పాల్గొనే ఈ మహాసభలకు ఎంపిక చేసిన ప్రతినిధులు సకాలంలో ఆదురై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మల్లారెడ్డి, రాసమల్ల బలరాం, వేముల బిక్షం, జైన్ శ్రావణ్, వేముల విజయ, సామ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# మహిళలను అవమానపరిచిన బిజెపి దేశరత్తుగా క్షమాపణ చెప్పాలి

రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు డిమాండ్....



**ఆలేరు ఏప్రిల్ 18. (అఖండభూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీకి మహిళల పట్ల చిత్తశుద్ధి లేదని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు హైదరాబాదులోని నాంపల్లిలో గల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ కొత్తగా తీసుకోవలసిన అవసరం లేదని బిజెపి ఎంపీలు అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు బిల్లులలో మహిళల అంశమే లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. డీవిటేషన్ పేరుతో మళ్లీ అధికారంలోకి రావడం కోసం బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టకుండా బిజెపి ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు. మహిళా లోకానికి బిజెపి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 543 మంది ఎంపీలలో బిజెపి ప్రభుత్వం కేటాయిస్తామన్న రిజర్వేషన్లు 173 మహిళలకు ఇవ్వాలని కోరారు. నాటి యూపీఏ హయాంలో పెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును యధావిధిగా అమలు చేయడానికి మేము బిల్లు పెడుతున్నాం ఎవరు సహకరిస్తారో చెప్పాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని చెప్పారు. ఏకగ్రీవంగా మహిళా బిల్లు ఆమోదం అయ్యేందుకు అత్యధిక అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయ అవసరాల కోసం మహిళా రాజకీయ బిల్లును అడ్డు పెట్టుకోవాలని చూస్తే, బిజెపి పార్టీకి మహిళల ఉసురు కలిగి, మనుగడ లేకుండా పోతుందని శాపనార్థాలు పెట్టారు. వెంటనే మహిళా బిల్లు ఆమోదం కోసం అన్ని రాజకీయ పార్టీల సహకారం తీసుకొని, బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పారిశుధ్య పనులను ప్రారంభించిన మున్సిపల్ కౌన్సిలర్



**ఆలేరు ఏప్రిల్ 18 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో గల భారత్ గ్యాస్ గోడౌన్ దగ్గర నుండి పెద్ద వాగు వరకు వెళ్లే మురుగు కాలువలో గత కొంతకాలంగా చెత్త చెదారం పేరుకుపోయి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు శనివారం నాడు జెసిపి యంత్రం సహాయంతో కాలువను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఈ చర్యలను చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో శాశ్వత మురుగు కాలువను నిర్మించి, ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559